www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
epaper.aakshitha.com
గురువారం 17, జూలై 2025
సంపుటి : 15
సంచిక : 253
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల: రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/AI | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

# బనకచర్ల ప్రస్తావించలే

## అపెక్స్ కమిటీ కాదు... చర్చ లేదు
## కృష్ణా గోదావరి జలాలపై ఉన్నత స్థాయి కమిటీ
## సీఎం రేవంత్ రెడ్డి



తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

వార్త 2లో



# సవాల్ విసిరి.. పారిపోతూ

## రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం

వివరాలు 2లో..

చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



## మహిళలకు
# స్వయం ఉపాధి

- కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత
- పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి
- ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు

2



# రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు

- 42శాతం రిజర్వేషన్లలో ఆయా కులాలకు పెద్దపీట
- 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

వివరాలు 2లో..



# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

వివరాలు 2లో..

## పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విప్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు.

# స్థానిక పోరు సర్వం సిద్ధం

## రిజర్వేషన్లు ఖరారు

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ-సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీ-సీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది.

వివరాలు 6లో..




# బీజేపీ, టిడిపి రిమోట్ పాలన

## సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు.

హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని హరీష్ చెప్పారు. రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదన్నారు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



# ఏసీబీ వలలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్

## లంచం తీసుకుంటుండగా కనకరత్నం పట్టివేత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

: తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీ వలలో చిక్కారు. డీఈ బదిలీ విషయంలో ఆయన రూ. 50వేలు డిమాండ్ చేశారు. లంచం డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఏడాది మార్చి 31న కనకరత్నం పదవీవిరమణ పొందారు. అయితే, ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు- పొడిగిచింది. కాగా సొంత శాఖలోని డీఈ తాండూరు నుంచి వికారాబాద్‌కు బదిలీ చేయాలని కోరగా.. కనకరత్నం రూ.50వేలు లంచం అడిగారు. దీంతో డీఈ ఏసీబీని ఆశ్రయించారు. దీంతో కనకరత్నం లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పంచాయతీ రాజ్ కార్యాలయంతోపాటు- కేపీహెచ్‌బీ కాలనీలోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహి ంచారు. భారీగా నగదు, ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది. అనంతరం కనకరత్నను అరెస్టు చేసినట్లు- ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.

# సవాల్ విసిరి.. పారిపోతూ...

## రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు– పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు. మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటు–న్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీ–ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీ–ఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు. రాజకీయాల్లో తిట్లు– వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు– మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.

# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

## పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో





వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు–లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటు–లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.



# మహిళలకు స్వయం ఉపాధి

## కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత

## పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి

## ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి :**

మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు–చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు–, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు– చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు–ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటు–న్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు– వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్ ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు– ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు– కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

# రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు

## 42శాతం రిజర్వేషన్లలో ఆయా కులాలకు పెద్దపీట

## 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని వ్యాఖ్యానించారు. గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

# బనకచర్ల ప్రస్తావించలే

## అఫెక్స్ కమిటీ కాదు... చర్చ లేదు

## కృష్ణా గోదావరి జలాలపై ఉన్నత స్థాయి కమిటీ

## సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ– కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్



సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలీమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ– సందర్భంగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.





# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి.సీపీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ కాజీపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కాజీపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి పూలమొక్కను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి





అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఎస్.ఐలు నవీన్‌కుమార్,లవణ్‌కుమార్,శివ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వరంగల్, అక్షిత బ్యూరో:**

భవన నిర్మాణ కార్మిక సంఘం సొసైటీ నుండి ములుగు జిల్లా భూపాల్ నగర్ పందికుంట కు చెందిన హనుమకొండ టౌన్ ఉపాధ్యక్షులు దుంపేటి సాంబయ్య మరణించినందున వారి కుటుంబానికి ఆర్థిక సహాయం పదివేల రూపాయలు టౌన్ అధ్యక్షులు సిరికొండ బిక్షపతి, ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల కోశాధికారి రాజారపు స్వామి సొసైటీ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్ టౌన్ గౌరవాధ్యక్షులు పొనుగోటి కొండయ్య,రఘుపతి రెడ్డి సొసైటీ డైరెక్టర్ నారాయణ గిరి రాజు ల చేతుల మీదుగా అందజేశారు.

# కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి



**వరంగల్,అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ల నిర్వహిస్తున్న పలు రికార్డును సిపి పరిశీలించడంతోపాటు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో స్వాధీనం చేసుకున్న వాహనాలను పార్కింగ్ ఏర్పాట్లు, సిబ్బందిపనితీరుపై కూడా పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్నను అడిగి తెలుసుకున్నారు.

# ఎంపీ సహకారంతో రెండు సబ్ స్టేషన్ల మంజూరు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం లోని చుంచనకోట, దానంపల్లి గ్రామాలకు 33/11 కెవి సబ్ స్టేషన్లు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో రెండు గ్రామాలకు సబ్ స్టేషన్లు మంజూరు చేయడం జరిగింది. బుధవారం చుంచనకోట గ్రామంలోని సబ్ స్టేషన్ కు కావలసిన స్థల డాక్యుమెంట్లను చేర్యాల ఎమ్మార్వో చేతుల మీదుగా అందుకున్న చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, మాజీ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, గ్రామస్తులు ఉన్నారు. గ్రామానికి సహకరించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, చేర్యాల ప్రాంతం తరపున ఎప్పటికీ రుణపడి ఉంటామని కొమ్ము రవి, ఆది శ్రీనివాస్, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ మహేష్, మరియు గ్రామస్తులు అన్నారు.

# ఘనంగా వన మహోత్సవానికి కార్యక్రమం ప్రారంభం

## ఏక్ పేడ్ - మా కే నామ్ పేరుతో హైదరాబాద్ ను పచ్చదనంతో నింపే లక్ష్యంతో జిహెచ్ఎంసి ముందడుగు

**అక్షిత న్యూస్ / గాజులరామరం :**

జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమం గజులరామారంలోని షిర్డీ హిల్స్ కాలనీలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి మరియు కమిషనర్ ఆర్ వి కర్ణన్ పాల్గొని మొక్కలు నాటారు. మహానగరంలో పచ్చదనం పెంపొందించేందుకు చేపట్టిన నగరవ్యాప్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది .మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, "ఈ సంవత్సరం జిహెచ్ఎంసి పరిధిలో 25 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించాం .




ప్రతి ఒక్కరు ఒక మొక్కను తమ తల్లి పేరుతో నాటి ('ఏక్ పేడ్ – మా కే నామ్ ) హైదరాబాదును ఆరోగ్యవంతమైన నగరంగా తీర్చిదిద్దుదాం" అని పిలుపునిచ్చారు.జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ, "హైదరాబాదును గ్రీన్ సిటీగా తీర్చిదిద్దే దిశగా ముందడుగు వేస్తున్నాం . ప్రజలకు ఉపయోగపడే ఆరోగ్యాకరమైన మొక్కలను నాటే దిశగా ప్రాధాన్యం ఇస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, అసిస్టెంట్ కమిషనర్ (యూబీడీ) వి. సుభద్రాదేవి, డైరెక్టర్ వెంకటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ వన మహోత్సవం పచ్చదనం పెంచడంతో పాటు, రాబోయే తరాలకు పర్యావరణస్నేహిగా ఉండే హైదరాబాదు ని అందించడమే లక్ష్యంగా కొనసాగింది.



# మియాపూర్ శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో అంగరంగ వైభవంగా శాకాంబరీ ఉత్సవం..



## కన్నుల పండుగలా వేడుక వందలాది భక్తుల సందర్శన..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ ఆధ్వర్యంలో కనక దుర్గా కాళీ మాతా ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు వినయ్ రాజ్ ముదిరాజ్, బండారు మోహన్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ లు బి.ఎస్.ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు ఉపాధ్యక్షులు



గుండె దయానంద్ ముదిరాజ్ తదితరుల ఆధ్వర్యంలో అమ్మవారిని శాకాంబరీ రూప అలంకరణ కోసం శాఖాహార కూరకాయలు, ఫలాలతో తో మాలలు గా తయారు చేసి భక్త మహాశయులు, మహిళలు కృషి చేసి వారి సహకారం తో అమ్మ వారిని అలంకరించి ఘనంగా శాకాంబరీ ఉత్సవం నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా అమ్మ వారి శాకాంబరీ ఉత్సవం ను అంగరంగా వైభవం గా కన్నుల పండుగ ల నూతన ఆలయ కమిటి సభ్యులు భక్తి శ్రద్ధలతో అమ్మ వారి కి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు మోహన్ ముదిరాజ్, బిజెపి మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, చందు, పట్టాభిరామ్, శ్రీకాంత్, సురేష్, వంశీ , నవీన్, సాయి, అనోక్, ఇంద్రనీల్, మనోజ్, నాని పంతులు తదితరులతో పాటుగా పెద్ద ఎత్తున భక్త మహాశయులు పాల్గొన్నారు. ఆలయం లో అమ్మ వారిని దర్శించిన భక్త మహాశయులకి కోరిన కోర్కెలు నెరవేరి నిత్యం అమ్మ ఆశీర్వాదములు ఉంటాయని అలాగే గురువారం రోజున చండీ హోమం నిర్వహించబడుతుందని కావున భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హాజరై అమ్మ వారి కృపా కటాక్షముల కి పాత్రులు కాగలరని శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్, నాని పంతులు, శ్రావణ్ నాయుడు లు ఈ సందర్భంగా తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇస్తే బిఆర్ఎస్ నేతలకు పాలాభిషేకాల?

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంగళవారం చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట మండలాలకు చెందిన లబ్ధిదారులకు కలెక్టర్ ఆఫీసులో ప్రొసిడింగ్ పేపర్ అందజేయడం, ఈ విషయంపై బిఆర్ఎస్ నాయకులు వారి వలనే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లుగా, మాజీ సీఎం కేసీఆర్, జనగామ ఎమ్మెల్యే పల్లా చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం ఏమిటని జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు? ఈ సందర్భంగా బుధవారం జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను సిద్దిపేట కలెక్టర్ ఇస్తే,కెసిఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం ఏంటని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రొసిడింగుల మీద సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోటోలు ఉన్నాయి కానీ, మీ బిఆర్ఎస్ నాయకుల ఫోటోలు ఉన్నాయా అని పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ ప్రశ్నించారు? ఇకనైనా మీ నాయకులకు, కార్యకర్తలకు చెప్పండి. గత పది సంవత్సరాలు మీరు మాముళ్ళు తీసుకొని, మీకు నచ్చిన వారికి బీసీ బందులు, దళిత బందుల పేరు చెప్పి అక్రమ వసూలు చేసిన ఘనత మీది. నియోజకవర్గంలో ఏ పని చేయని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేయడము సిగ్గుచేటు అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో వచ్చిన ఇందిరమ్మ పట్టాలను బిఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్టు సంబరాలు చేయడం సమాజానికి సిగ్గుచేటు అని, ఇక నుండి అయినా ఇలాంటి చర్యలు మానుకొని ఒక బాధ్యతాయుతమైన ఎమ్మెల్యేగా పని చేసి మీకు ఓటు వేసినందుకు పని చేస్తే మంచిది అని తెలిపారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగడుగున అడ్డుకోవడం జరుగుతుంది అని జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, అసెంబ్లీ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు, కొమురవెల్లి మండల అధ్యక్షుడు ఎరుపుల రాజు, దూల్మిట్ల మండల అధ్యక్షుడు దారావత్ సుమన్, చేర్యాల పట్టణ నాయకులు బొడిగ రమేష్, నాయకులు నీలం సన్నీ, ఆరుట్ల వినీత్, ఇమ్మడి రాజు,మేడిచేల్మి రాకేష్, సొంటే విక్రమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్...!

## పిల్లల అవసరాలకు తగ్గట్టు వసతులు ఉండాలి...!!

## దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు...!!!

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సమాజం లో మనోట్కస్థైర్యంతో ముందుకెళ్లాలనే యోచనతో దివ్యాంగులకు భవితకేంద్రాలు శిక్షణ నందిస్తున్నాయని...జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ లోని జడ్పీ హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న భవిత కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించి... పిల్లల సామర్థ్యాలను కలెక్టర్ తెలుసుకున్నారు. టాయిలెట్ నిర్మాణాన్ని పరిశీలించి..కొన్ని మార్పులు చేయాలని ఆర్ అండ్ బి డి.ఈ సతీష్ కి కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని భవిత కేంద్రాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నిధులను మంజూరు చేశామన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లల జీవితాలను మెరుగుపరచడంలో భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని..దివ్యాంగ పిల్లలు సమాజంలో మరింత చురుగ్గా పాల్గొనేలా, స్వతంత్రంగా జీవించేలా దోహదపడతాయన్నారు.అన్ని భవిత కేంద్రాల్లో విద్యార్థుల నమోదును పెంచాలని ఎంఈఓ లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పిల్లలకు కొత్త ఆట వస్తువులను అలాగే



కృత్యాధారిత అభ్యసన పుస్తకాలను మార్చ్ లో పంపిణీ చేశామన్నారు త్వరలో డిజిటలైజేషన్ కి కూడా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు. సాధారణ విద్యార్థులతో పాటు భవిత/ కేంద్రాలలో ఉండే పిల్లల విద్యకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అన్ని భవిత కేంద్రాలలో పిల్లల విద్య కి తగ్గట్టు అలాగే.. వారికి నచ్చే విధంగా ఆకర్షణీయంగా ఉండేలా పెయింటింగ్ లు వేపిస్తున్నామన్నారు. దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా టాయిలెట్స్ నిర్మాణాలు ఉండాలన్నారు. భవిత కేంద్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్, ఎంపీడీవో, జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, భవిత కేంద్ర టీచర్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ఉక్రెయిన్ పోరు - ట్రంప్ బెదిరింపు!

రానున్న యాభై రోజుల్లో ఉక్రెయిన్‌పై దాడులను ఆపకపోతే తీవ్రమైన ఆంక్షలు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాజాగా గడువు ప్రకటించాడు. ఇది రాసిన సమయానికి రష్యా నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు. ఉక్రెయిన్ సంక్షోభం మంగళవారం నాటికి 1,237వ రోజులో ప్రవేశించింది. పరస్పర దాడులు సాగుతున్నాయి, తూర్పు ప్రాంతంలో మరో రెండు గ్రామాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నట్లు రష్యా ప్రకటించింది. అధికారం స్వీకరించిన 24 గంటల్లో పోరును ఆపివేస్తానని ప్రకటించిన ట్రంప్ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్ని మాటలు మార్చాడో, ప్రగల్బాలు పలికాడో తెలిసిందే. పోరును గనుక ఆపకపోతే రష్యా నుంచి దిగుమతులు చేసుకొనే దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తానని తాజాగా బెదిరించాడు. కొద్ది రోజుల క్రితం 500 శాతం అని చెప్పిన సంగతి తెలిసిందే. గత ఆరు నెలలుగా పుతిన్‌తో సంప్రదింపుల గురించి చెబుతున్నప్పటికీ ఉక్రెయిన్‌పై దాడులు పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదు. దాంతో రష్యాతో వాణిజ్యం చేసే దేశాలపై 500 శాతం పన్ను విధించాలనే తీర్మానాన్ని పార్లమెంటులో ప్రవేశ పెడతానని సెనెటర్ లిండ్సే గ్రాహమ్ చెప్పాడు.



గొప్పలు చెప్పుకున్న ట్రంప్ అది జరగకపోవటంతో అవమాన భారంతో ఏం మాట్లాడుతున్నాడో, ఏం చేస్తాడో తెలియని స్థితిలో ఉన్నాడంటే అతిశయోక్తి కాదు. పుతిన్ సేనలపైన, రష్యాపైన దాడులు చేసేందుకు పేట్రియాట్ క్షిపణులు ఇస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించి సంక్షోభాన్ని మరో మలుపు తిప్పాడు. పరిష్కరించాలనే చిత్తశుద్ధి అమెరికాకు లేదన్నది స్పష్టం. ఈ క్షిపణి విధ్వంసక వ్యవస్థ ధర ఒక్కొక్కటి 40 లక్షల డాలర్లు ఉంటుంది. ఉక్రెయిన్‌కు సరఫరా చేసే ఆయుధాలను ఐరోపాకు విక్రయించి అక్కడి నుంచి ఉక్రెయిన్‌కు తరలించే విధంగా అమెరికా నిర్ణయించింది. కీలక ఆయుధ సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రకటించి రష్యాను బుట్టలో వేసుకోవాలని ట్రంప్ చూశాడు. ఆ పప్పులు ఉడకలేదు, దాంతో ఆయుధాల సరఫరా పునరుద్ధరించనున్నట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. మరోవైపున శాంతి చర్చలకు చొరవ చూపేందుకు పోప్ లియో సుముఖంగా ఉన్నారని ఆయనను కలిసిన తరువాత జెలెన్‌స్కీ ప్రకటించాడు. దాని గురించి ఎటూ తేలక ముందే సరికొత్త ఆంక్షల గురించి ట్రంప్ ప్రకటించాడు. పుతిన్ గురించి నోరు పారవేసుకున్న ట్రంప్ తీరును తాము పట్టించుకోవటం లేదని గత వారంలో రష్యా స్పందించింది. ఆయుధ ఒప్పందం ఆటతీరునే మార్చి వేస్తుందని రూటే వర్ణించాడు. జర్మనీతో సహా ఫిన్లాండ్, డెన్మార్క్, స్వీడన్, నార్వే వంటివి అమెరికా నుంచి తీసుకొని నూతన ఆయుధాలను సరఫరా చేస్తాయని చెప్పాడు. తాను ముందుగా ఐరోపా దేశాలు ఇలాంటి చొరవ తీసుకుంటాయని అనుకోలేదని, కానీ అవి చేశాయని ట్రంప్ అభినందించాడు. త్వరలో మరికొన్ని క్షిపణులను కూడా అందించేందుకు అమెరికా పూనుకుంది. రష్యా క్షిపణులను అడ్డుకొనేందుకు పేట్రియాట్ వ్యవస్థలను వినియోగిస్తామని, అయితే ఎదురు దాడి చేసే ఆయుధాలను కూడా ఇచ్చే అవకాశం ఉందని నాటోలో అమెరికా రాయబారి చెప్పాడు. నేరుగా ఉక్రెయిన్‌కు ఆయుధాలు విక్రయిస్తే వచ్చే విమర్శల నుంచి తప్పుకొనేందుకు, తన చేతికి మట్టి అంటకుండా, ఖజానా మీద భారం మోపకుండా ఐరోపా దేశాలకు ఆయుధాలను విక్రయించి అటు నుంచి తరలించేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడ ఇది. అధికారానికి వచ్చిన తరువాత ట్రంప్ ఆర్భాటంగా పుతిన్‌తో నేరుగా మాట్లాడాడు. రష్యాకు రాయితీలు ఇవ్వాల్సిందే, కొన్ని ప్రాంతాలు వదులుకోవాల్సిందే, మేం 350 బిలియన్ డాలర్లు ఇచ్చినా యుద్ధంలో గెలిచేది లేదని జెలెన్‌స్కీతో చెప్పాడు. అతగాడిని మంచి హాస్యనటుడు అంటూనే ఎన్నికలు జరపని నియంత అన్నాడు. ఫిబ్రవరి 28న అధ్యక్ష భవనంలో బహిరంగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని అవమానించి ఐరోపా భాగస్వాములను నిర్ఘాంతపరిచాడు. రష్యాను ఖండిస్తూ ఐరాసలో ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని వ్యతిరేకించాడు. ఐరోపా దేశాలన్నీ ఈ తీరును చూసి నిజంగానే ట్రంప్ తమను వదలి పుతిన్‌తో చేతులు కలిపి ఉక్రెయిన్‌ను అప్పగిస్తాడా అన్నంతగా భయపడ్డాయి. చివరికి భద్రతా మండలిలో రష్యా మీద ఎలాంటి విమర్శలు లేని తీర్మానానికి మద్దతు ఇచ్చాయి. ఈలోగా ఉక్రెయిన్ లోని విలువైన ఖనిజాలున్న ప్రాంతాన్ని తమకు అప్పగించాలని అమెరికా రాయించుకొని ఒప్పందం చేసుకుంది. గత గురువారం నాడు రోమ్ నగరంలో ఉక్రెయిన్ స్వస్థత సమావేశం జరగటానికి ముందు జెలెన్‌స్కీ ఇటలీలో ట్రంప్ ప్రతినిధి కెయిత్ కెలోగ్‌తో సమావేశం సందర్భంగా రష్యా దాడులను తీవ్రం కావించింది. పోప్ లియోను రెండు నెలల్లోనే జెలెన్‌స్కీ రెండు సార్లు కలిశాడు. పోరు ఇంకా కొనసాగుతుండగానే ఉక్రెయిన్ పునరుద్ధరణ పథకాలు, దానికి అవసరమైన పెట్టుబడులు, దానిలో పాలుపంచుకొనే దేశాలు, నిర్మాణ సంస్థల గురించి పశ్చిమ దేశాలు వాణిజ్య చర్చలు జరిపాయి. ఇప్పటికే ఐరోపాలో ఉన్న పేట్రియాట్ క్షిపణులను వెంటనే ఉక్రెయిన్‌కు తరలించి మిగతావాటిని అమెరికా ఫ్యాక్టరీల్లో తయారు చేసి అందచేస్తారు. మీరు గనుక ఉక్రెయిన్ మీద దాడి చేస్తే నేను మాస్కో మీద బాంబులు వేయిస్తానని పుతిన్‌తో మాట్లాడినపుడు ట్రంప్ బెదిరించాడన్న వార్త గుప్పుమన్నది. అయితే వారి మధ్య ఆ సంభాషణ ఎప్పుడు జరిగిందో, అది నిజమో కాదో నిర్ధారణ కాలేదు గానీ, ఆధునిక ఆయుధాలను ఇస్తానన్న ట్రంప్ మాటలు దాన్ని నిర్ధారిస్తున్నాయి. కొద్ది వారాల క్రితం రష్యా భూభాగంలో ప్రవేశించి అనేక చోట్ల ఉక్రెయిన్ జరిపిన దాడుల వెనుక అమెరికా హస్తం లేదని ఎవరూ చెప్పలేరు. రష్యా ఆధీనంలోని జపోర్‌ఝియా ప్రాంతంలో ఉన్న అణువిద్యుత్ కేంద్రంపై వందలాది రౌండ్ల కాల్పులు జరిపినట్లు అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ చెప్పింది. అక్కడ అణు ప్రమాదం జరిగితే దానికి రష్యాను బాధ్యురాలిగా చేసి వత్తిడి తేవాలన్న కుట్ర దీనిలో కనిపిస్తోంది. దీని వెనుక పశ్చిమ దేశాల హస్తం ఉందని వేరే చెప్పనవసరం లేదు. పేట్రియాట్లతో సహా ఆధునిక ఆయుధాలను అందచేయాలన్న నిర్ణయం నాటకీయంగా జరగలేదు. గత కొద్ది వారాలుగా మల్లగుల్లాలు పడుతున్నారు. వీటితో పుతిన్ దారికి వస్తాడని భావిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. జూన్‌లో జరిగిన నాటో సమావేశాల్లో ఒక కొలిక్కి వచ్చిన ఈ ఆలోచనపై అంతకు ముందే విధి విధానాల గురించి చర్చ మొదలైంది. నాటో నేరుగా ఆయుధాలు పంపితే అది రష్యాకు ఒక అస్త్రంగా మారుతుంది. అన్నింటికీ మించి నాటో కూడా యుద్ధంలో పాల్గొన్నట్లే. అందుకే కొన్ని దేశాలను ఎంపిక చేసి వాటి ద్వారా కథ నడిపిస్తున్నారు.

# సిపిఐ నల్గొండ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పోలేపల్లి ఉదయ్ కుమార్

## రాష్ట్ర పార్టీ జిల్లా నాయకత్వానికి విప్లవ అభివందనాలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా 23వ మహాసభ దేవరకొండలో మందడి నరసింహారెడ్డి ప్రాంగణంలో వందలాదిమంది ప్రతినిధులతో నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా సమితి సభ్యులుగా దామరచర్ల మండలం బొత్తల పాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి ఉదయ్ కుమార్ (సిపిఐ దామరచర్ల కార్యదర్శి ) ని ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ నామీద ఉంచిన బాధ్యతను సొంత ప్రయోజనాల కన్నా పార్టీ ప్రయోజనాలు ప్రధానంగా భావించి సక్రమంగా నెరవేస్తానని పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా దామరచర్ల మండల వ్యాప్తంగా ఎర్రజెండా ప్రతిష్టతను పెంచేందుకు నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను సామ్రాజ్యవాద పెట్టుబడిదారుల పెంచి పోషిస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుషత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే దామరచర్ల మండల వ్యాప్తంగా అసైన్డ్ పోడు భూములను సాగు చేసుకుంటున్నా పేద రైతులకు పట్టాలు వచ్చేంతవరకు రైతులను సమీకరించి పోరాటాలు నిర్వహించేందుకు కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. దామరచర్ల ఒకవైపు అభివృద్ధి చెందుతున్న మండలంలో మరోవైపు భారీ చిన్న తరహా



పరిశ్రమల వల్ల గాలి కాలుష్యం శబ్ద కాలుష్యం వాతావరణ కాలుష్యంలు పెరిగిపోయి ప్రజలు అనేక విధాలుగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న విషయం విదతమే కాగా ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయేందుకు తన వంతుగా ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )గత 100 సంవత్సరాలు పేద ప్రజల పక్షాన వారి సమస్యలను ఎజెండాగా చేసుకుని ప్రజా పోరు చేసిన విషయాన్ని వాడవాడలా వివరించి పార్టీని బలోపేతం చేసేందుకు శాఖలు పెంచుకునేందుకు తన వంతుగా కృషి చేస్తానని నూతన కౌన్సిల్ సభ్యులు దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి..

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**అడ్డగూదూరు,అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులకు సూచించారు. బుధవారం అడ్డగూడూరు మండలంలోని వెల్దేవి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు మా గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ వెంటనే స్పందించి గుట్ట డిపో డీఎం తో ఫోన్లో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించడం జరిగింది . అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఆర్ ఐ ఉపేందర్ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా స్వయం సహాయక బృందాలకు స్టేట్ బ్యాంక్ రుణాలు..

## మెప్మా విభాగంలో స్వయం సహాయక బృందాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 5 కోట్లు రుణాలు మంజూరు..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

100 రోజుల ప్రణాళికలో భాగంగా దుండిగల్ పురపాలక నందు కౌన్సిల్ హాల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో మెప్మా విభాగంలోనీ స్వయం సహాయక బృందాలకు జూన్ సెకండ్ నుండి ఇప్పటివరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బౌరంపేట వారు 5 కోట్ల రుణాలను అందజేత అదేవిధంగా ఆన్లైన్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ క్యూఆర్ కోడ్స్, మొదలగు వివరాలను ఎల్ఈడి స్క్రీన్ పైన అందరికీ ఎలా చేయాలో వివరించినారు, ఇప్పుడు ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయి కావున ఎవరు ఓటీపీలను తెలియని వారికి చెప్పొద్దని, అలాగే ఏమైనా సైబర్ సంబంధించిన సమస్య ఉంటే వెంటనే 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ.చీఫ్ మేనేజర్ శేఖర్ రామచంద్ర రావు ముకుల్ ఫీల్డ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, మెప్మా సీ.ఓ మంజుల, మెప్మా రిసోర్స్ పర్సన్స్, మెగావత్ శాంత రాణి మల్లేశ్వరి నాగమణి, ఆదిలక్ష్మి, అరుణ, భవాని, మమత మహిళ స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల కోసం బీఆర్ఎస్ నాయకులు నిరసన..



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు నంగునూరులోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే కోటాలో ఇవ్వాల్సిన ప్రొసీడింగ్స్ కాపీలు సైతం అధికారులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు వెంటనే అందజేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కోటలో మంజూరయిన లబ్ధిదారులకు గ్రామాల్లో ఉండే స్థానిక బిఆర్ఎస్ నాయకులకు సమాచారం ఇవ్వకుండా ప్రొసీడింగ్ పత్రాలను కాంగ్రెస్ నాయకులే ఇష్టానుసారంగా అందజేస్తున్నారని గట్లమల్యాల,రాంపూర్,తిమ్మయపల్లి గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు మండిపడ్డారు.నంగునూరు మండలంలో ఆయా గ్రామాలో అధికారులు కావాలనే జాప్యం చేస్తున్నారని, దీని వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నిరసనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, మంజూరు పత్రాల జారీలో పారదర్శకత పాటించాలని కోరారు. ఎమ్మెల్యే కోటాలో మంజూరైన లబ్ధిదారులకు వెంటనే మంజూరు పత్రాలు అందించాలని,స్థానిక గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని, నంగునూరు ఎంపిడిఓ కార్యాలయంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వినపత్రం అందజేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందేలా చూడాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఇందిమ్మ ఇల్లు అంటే గుడ్ కాదు, పేద ప్రజల ఆత్మగౌరవం.

**డిండి, అక్షిత ప్రతినిధి :**

మండలంలోని సింగరాజుపల్లి తవక్లాపూర్ కొత్త తండా,పడమటి తండా,కళ్యా తండాలో నూతనంగా



నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు అదే విధంగా చెర్కుపల్లి గ్రామంలో ప్రకాష్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు తెలియజేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# జడేజా బ్యాటింగ్ అద్భుతం: చతేశ్వర్ పుజారా

**అక్షిత ప్రతినిధి :**

లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ పోరాడినా 22 పరుగుల తేడాతో ఓటమి తప్పలేదు. ఈ ఓటమి తర్వాత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా బ్యాటింగ్ గురించి అంతటా చర్చ జరుగుతోంది. స్టార్ ఆల్ రౌండర్ జడేజా మూడో టెస్టు మ్యాచ్‌లోని 2 ఇన్నింగ్స్‌లలో అర్ధ సెంచరీలు సాధించాడు. కానీ కీలకమైన చివరి నిమిషాలలో భారీ షాట్లు ఆడటానికి ఆసక్తి చూపలేదు. దీనిపై మాజీ కోచ్ అనిల్ కుంబ్లే, మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలు జడేజా ఆటతీరుపై ప్రశ్నించారు. జడేజా కొంచెం రిస్క్ తీసుకోకూడదా? అని ప్రశ్నలు లేవనెత్తారు. హీరోచితంగా పోరాడినా మనకు అనుకూల ఫలితం రాకపోవడంతో జడేజాపై విమర్శలు, ప్రశ్నలకు చతేశ్వర్ పుజారా సమాధానం ఇచ్చాడు. జడేజా తన సంపూర్ణ మద్దతు ప్రకటించాడు.పిచ్ పరిస్థితి, మ్యాచ్ లో భారత కండీషన్ బట్టి జడేజా ఎలా బ్యాటింగ్ చేశాడని స్పష్టం చేశాడు. ఆ సమయంలో పరిస్థితికి తగ్గట్లుగా ఆడినా, జడేజా వేగంగా ఆడలేకపోయాడు. అసలే బంతి మెత్తబడింది. పిచ్ కూడా నెమ్మదిగా ఉంది. పైగా, అతనితో మరో ఎండ్ లో టెయిలెండర్లు బ్యాటింగ్ చేస్తున్నారు. అలాంటి పరిస్థితిలో, తక్కువ టార్గెట్ కావడంతో ఇంగ్లాండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ బ్యాటింగ్ చేశాడు. వీలు చిక్కినప్పుడు ఓవర్ కు ఓసారి స్ట్రైక్ రొటేట్ చేస్తూ బౌలర్లు తక్కువ బంతులు స్ట్రైకింగ్ తీసుకునేలా బ్యాటింగ్ ఆడాడు. అవకాశం వచ్చినప్పుడు వేగంగా ఆడాలని జడేజా భావించి ఉంటాడు. అతను పరిస్థితులను అర్థం చేసుకుని తెలివిగా బ్యాటింగ్ చేశాడని' అన్నారు.మిడాఫ్, కవర్స్ మధ్య ఖచ్చితంగా ఎక్కువ స్పేస్ ఉందని, ఆ వైపు జడేజా బంతిని తరలించాలని చూసే ఛాన్స్ ఉందని పుజారా అంగీకరించాడు. వాస్తవానికి ఇంగ్లాండ్ బౌలర్లు ఆ లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని, దానివల్ల జడేజాకు ఆ దిశగా ఆ షాట్ ఆడటానికి వీలు కాలేదని అన్నాడు. బంతి మెత్తబడినప్పుడు అలా ఆడటం కూడా ఈజీ కాదు. జడేజా టెక్నిక్ ఇప్పుడు గతంలో కంటే మెరుగైంది. అతను ఇప్పుడు స్పిన్‌ను మాత్రమే కాకుండా, ఫాస్ట్ బౌలర్లను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని బ్యాటింగ్ చేస్తున్నాడని జడేజాపై ప్రశంసలు కురిపించాడు.రవీంద్ర జడేజా తాజాగా టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో 109 సగటుతో ఏకంగా 327 పరుగులు చేశాడు. జడేజా వరుసగా 4 టెస్ట్



ఇన్నింగ్స్‌లలో హాఫ్ సెంచరీలు చేశాడు. తన కెరీర్‌లోనే బెస్ట్ ఫామ్‌లో ఉన్నాడని ఇది నిరూపిస్తుంది. అది కూడా ఇంగ్లాండ్ గడ్డమీద స్టార్ బ్యాటర్లకు మాత్రమే సాధ్యమయ్యే రికార్డు ఇదిసిరీస్‌లో చివరి టెస్ట్ మాంచెస్టర్ వేదికగా రవీంద్ర జడేజా నుండి మరో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనను భారత అభిమానులు ఆశిస్తున్నారు. స్టార్ బ్యాటర్లతో పోటీ పడి ఆల్ రౌండర్ జడేజా పరుగులు సాధిస్తున్నాడు.



# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చినా, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. ఐసీసీ ఆల్?టైమ్ టీ20 ర్యాంకింగ్స్?ను బుధవారం అప్డేట్ చేసింది. విరాట్? టీ20 రేటింగ్స్?ను ఐసీసీ 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దీంతో విరాట్ అరుదైన ఘనత సాధించాడు.విరాట్ కెరీర్?లో టెస్టుల్లో 937, వన్డేల్లో 911 అత్యుత్తమ రేటింగ్స్. తాజాగా టీ 20 ఫార్మాట్?లోనూ 900 మార్క్ క్రాస్ అయ్యాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్??లో మూడు ఫార్మాట్?లోనూ 900ం రేటింగ్స్ సాధించిన భారత ఏకైక ప్లేయర్?గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇక ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ ప్లేయర్ డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్లతో టాప్?లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాల్లో 909 రేటింగ్స్?తో విరాట్, సూర్యకుమార్ యాదవ్ ఉన్నారు. కాగా, 2024 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కెరీర్?లో 125 టీ20 మ్యాచ్?ల్లో 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే విరాట్ గతంలో 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు.ఇక ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన తాజా ర్యాంకింగ్స్?లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) మళ్లీ టాప్ ప్లేస్?కు చేరుకున్నాడు. టీమ్ఇండియా యంగ్ ప్లేయర్లు యశస్వి జైస్వాల్ (801 రేటింగ్స్) ఒక స్థానం కోల్పోయి ఐదో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. పంత్ (779 రేటింగ్స్) 8వ, కెప్టెన్ శుభ్?మన్ గిల్ (765 రేటింగ్స్) 9న ప్లేస్?ల్లో ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 901 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851 రేటింగ్స్) బుమ్రాకు మధ్య 50 పాయింట్ల తేడా ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్‌వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు.

# పన్నులు పిండేస్తున్నారు..

**గత 11 ఏండ్లలో 274 శాతం పెరుగుదల**

**దేశంలో ఏటా ప్రత్యక్ష పన్ను వసూళ్లు పైపైకి..**

**వార్షిక వసూళ్లు రూ.7 లక్షల కోట్ల నుంచి 27 లక్షల కోట్ల వరకు ఎగిసిన వైనం**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి. ఈ దశాబ్దానికిపైగా కాలంలో దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఏకంగా 274 శాతం పెరిగిపోయాయంటే పన్నుల భారం ఏ స్థాయిలో ఎక్కువైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ నేతృత్వంలోని గత యూపీఏ సర్కారు హయాంలో చివరి ఆర్థిక సంవత్సరమైన 2013-14లో రూ.7.22 లక్షల కోట్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లుంటే.. గత ఆర్థిక సంవత్సరం (2024-25) రూ.27.03 లక్షల కోట్లుగా ఉన్నాయి.

## కొత్త పన్ను విధానంతో..

కొత్త ఆదాయ పన్ను విధానంతో పన్ను మినహాయింపులు, కోతలకు తావు లేకుండా చేశారని కేంద్ర ప్రభుత్వంపై పలువురు ఆర్థిక నిపుణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో సేవింగ్స్‌కు, పెట్టుబడులకు ప్రాధాన్యత ఉండేదని, దీంతో దేశం పొదుపు దిశగా నిర్మాణాత్మకంగా అడుగులేసిందని పేర్కొంటున్నారు. అయితే ప్రతీ బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలికేలా.. కొత్త పన్ను విధానంలోనే మార్పులు చేస్తున్నారని, ఇది సరికాదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. ఖజానాను నింపుకోవడానికి ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం తగదని చెప్తున్నారు. నిజానికి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు కూడా ఏటేటా పెరుగుతూపోతున్న సంగతి విదితమే. దీంతో అటు ప్రత్యక్ష, ఇటు పరోక్ష పన్నుల్ని ప్రజానీకం నుంచి సర్కారు పిండుకుంటున్నట్టవుతున్నది.

## రిఫండ్స్ విషయానికొస్తే..

ఈ 11 ఏండ్లలో రిఫండ్స్ కూడా 474 శాతం పెరిగినట్టు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు చెప్తున్నది. 2013-14లో రూ.83,008 కోట్లుగా ఉన్న రిఫండ్స్.. 2024-25లో రూ.4,76,743 కోట్లుగా ఉన్నట్టు తేలింది. 2014 నుంచి ఇప్పటిదాకా చూసినైట్టైతే ఐటీ రిటర్న్ దాఖలుచేసేవారు 133 శాతం పెరిగారు. 2024-25లో 8.89 కోట్లకుపైగా ట్యాక్స్‌పేయర్స్ ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నులను దాఖలు చేశారు. 2013-14లో 3.8 కోట్లుగానే ఉన్నారు. కాగా, గత 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10 వరకు రిఫండ్స్ అనంతరం నికర ప్రత్యక్ష పన్నుల ఆదాయం రూ.73,893 కోట్లుగా ఉన్నది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10దాకా రూ.1.02 లక్షల కోట్లుగా నమోదైంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఈసారి రూ.6.65 లక్షల కోట్లుగా, పోయినసారి రూ.6.44 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే 3.17 శాతం పెరిగాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# క్రెడిట్ కార్డులపైనే ఆధారం

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశంలో అల్పాదాయ వర్గాల అవసరాలకు క్రెడిట్ కార్డులే దిక్కవుతున్నాయి. నెలకు రూ.50 వేల కంటే తక్కువ సంపాదిస్తున్న ఉద్యోగుల్లో దాదాపు 93 శాతం మంది క్రెడిట్ కార్డులపై ఎక్కువగా ఆధారపడుతున్నట్టు తమ అధ్యయనంలో తేలిందని గ్లోబల్ ఫుల్-స్టక్ డాటా సైన్స్, ఏఐ ఆధారిత సంస్థ థింక్360.ఏఐ మంగళవారం తెలియజేసింది. గడిచిన ఏడాదికిపైగా కాలంలో 20 వేలకుపైగా ఉద్యోగులు, స్వయం ఉపాధితో జీవనం సాగిస్తున్న వ్యక్తుల జీవన శైలి, ఆర్థిక అవసరాలు, అభిప్రాయాల ఆధారంగా ఈ అధ్యయనం రూపొందించినట్టు పేర్కొన్నది. ఈ సందర్భంగా స్వయం ఉపాధితో జీవిస్తున్న 85 శాతం మంది క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నట్టు చెప్పారు.

## బీఎన్‌పీఎల్‌పైనా..

మార్కెట్‌లో కనిపించే ఇప్పుడు కొనండి తర్వాత చెల్లించండి (బై నౌ పే లేటర్ లేదా బీఎన్‌పీఎల్) ఆఫర్లకూ ఎక్కువమంది భారతీయులు ఆకర్షితులవుతున్నట్టు థింక్360.ఏఐ తెలిపింది. స్వయం ఉపాధి పొందుతున్నవారిలో 18 శాతం, వేతనాలపై ఆధారపడిన ఉద్యోగుల్లో 15 శాతం.. బీఎన్‌పీఎల్ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నట్టు వెల్లడించింది. 'క్రెడిట్ కార్డులు, బీఎన్‌పీఎల్ ఆఫర్లు ఇప్పుడు ప్రతీ ఒక్క భారతీయునికి ఎంతో అవసరంగా మారాయని చెప్పవచ్చు. ఉద్యోగుల నుంచి గిగ్ వర్కర్స్ వరకు వీటిపట్ల డిమాండ్ కనిపిస్తున్నది' అని థింక్360.ఏఐ వ్యవస్థాపక సీఈవో అమిత్ దాస్ తెలిపారు.

**ఫిన్‌టెక్ రుణాలు**

ఫిన్‌టెక్ సంస్థల నుంచి రుణాలకూ మార్కెట్‌లో బాగానే గిరాకీ ఉందని తాజా అధ్యయనంలో స్పష్టమైంది. 2022-23లో ఫిన్‌టెక్స్ రూ.92 వేల కోట్లకుపైగా వ్యక్తిగత రుణాలను ఇచ్చినట్టు తెలిపింది.

# స్థానిక పోరు సర్వం సిద్ధం

## రిజర్వేషన్లు ఖరారు

హైదరాబాద్, అక్షిత బ్యూరో :

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ–సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీ–సీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీ–సీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు– తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు– పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ–సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది. ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీ–సీ, ఎంపీటీ–సీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ–సీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీ–గా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## రైతుల సేవలో మార్కెట్

ఖమ్మం /అక్షిత బ్యూరో :



ఖమ్మం నగరం త్రీ టౌన్ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన షేక్ యాకూబ్ హైస్కూల్ విద్యా పూర్తికాగానే ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిషన్ వ్యాపారి వీర్ల వెంకటరత్నం యాదవ్ వారి కుమారుడు వీర్ల వరప్రసాద్ యాదవ్ ల వద్ద 50 సంవత్సరాల పైగా కమిట్మెంట్ తో గుమస్తాగా పనిచేశారు. అనంతరం అదే ఖమ్మం మిర్చి మార్కెట్ లో కమిషన్ వ్యాపారిగా రైతుల సేవలో కొనసాగుతున్నారు. యకూబ్ మొదటి నుండి ఎన్టీఆర్ కి తెలుగుదేశం పార్టీకి వీరాభిమానిగా కొనసాగారు. టిడిపి కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనేవారు. ఖమ్మం జిల్లాలో దూదేకుల సంఘం అభివృద్ధిలో సంఘం వ్యవస్థాపకుడు పకీర్ సాహెబ్ తో కలిసి దూదకుల సంఘం ఐక్యత కోసం కృషి చేశారు. యకూబ్ సమాజసేవ కార్యక్రమాలలో ముందు ఉండేవారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్నారు. యాకుబ్ కుమారుడు షేక్ లతీప్ ప్రస్తుతం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో నియమితులైనారు. వారి కుటుంబం అంతా ఖమ్మం మార్కెట్లో రైతుల సేవలో ఉన్నారు. యకూబ్ ఈ నెల 9న అనారోగ్యంతో మృతి చెందారు. యాకూబ్ కుటుంబాన్ని దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాహెబ్ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి అమర్ పాషా జిల్లా నాయకత్వం పరామర్శించి నివాళులర్పించారు. యాకూబ్ మృతి దూదేకుల సంఘానికి తీరని లోటు అని అన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

### ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రెటరీ భీమ్ సింగ్

నడిగూడెం, అక్షిత న్యూస్:

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల నమోదు తో పాటు విద్యార్థుల రోజువారి హాజరు శాతాన్ని పెంచాలని ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని పరీక్షలకు సంసిద్ధం చేయాలని ఇంటర్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్ అధ్యాపకులను కోరారు బుధవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఈ విద్యా




సంవత్సరం నమోదైన ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు రోజువారి విద్యార్థుల హాజరు శాతం పరిశీలించారు ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి అధ్యాపకులు విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నందున , విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నడిగూడెం కళాశాల విద్యార్థులకు బస్సు హాస్టల్ వసతి కల్పించాలని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జాన్ పాషా అధికారి దృష్టికి తీసుకువచ్చారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. అధ్యాపకులు శ్రీధర్, కృష్ణ, మహేష్, వీరన్న, ఈశ్వర్, నగేష్, శ్రీనివాస్, మధార్, రజిత, మణి, నాగరాణి, హేమా తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అండతో ఆగమేఘాల మీద రోడ్డు విస్తరణ పనులు...





### అదనపు కలెక్టర్ గుట్టుచప్పుడు కాకుండా రోడ్డు విస్తరణ పనులు పరిశీలించడలో ఆంతర్యమేమిటీ..?

### ఫిర్యాదులు, పలు పత్రికల్లో వరుస కథనాలు వెలువడడంతో సైడైన మున్సిపల్ అధికారులు..

మేడ్చల్,అక్షిత బ్యూరో :

దుండిగల్ పురపాలక పరిధి బౌరంపేట్ లో రైతుల ముసుగులో ఎలాంటి అనుమతులు లేకుండా గత వారం రోజులుగా రోడ్డు నిర్మాణ పనుల్లో బడా నిర్మాణ సంస్థలు బరితెగించింది..సర్వే నంబర్ 166/3,సర్వే నంబర్ 166/1 ప్రభుత్వ భూమిలో గ్రామ నక్ష ప్రకారం బండ్ల బాట ఉన్నట్లు స్పష్టంగా ఉంది,అసైన్డ్ భూములను ఆనుకొని ప్రైవేట్ భూమిలో సుమారు 80 ఎకరాల స్థలంలో విల్లాల నిర్మాణానికి రెండు బడా నిర్మాణ సంస్థలు శ్రీకారం చుట్టగా వాటికి హెచ్ఎండీఏ అనుమతుల కోసం ప్రభుత్వ భూమి మీదుగా 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం కోసం రైతుల ముసుగులో ఎలాంటి అనుమతులు లేకుండా గత వారం రోజులగా రోడ్డు నిర్మాణం పనులు యథేచ్ఛగా సాగుతున్నాయి,రోడ్డు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులు కొందరు వ్యతిరేకించగా నయానో,భయానో వారి ఒప్పించేందుకు సదరు నిర్మాణ సంస్థలు స్వర్వ శక్తులు ఒడ్డుతుంది, రెవెన్యూ,మున్సిపల్ అధికారులు వెన్ను దన్నుగా నిలుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, అడ్డుకోవాల్సిన అధికారులే అక్రమార్కులకు వత్తాసు పలుకుతుండడంతో అధికారుల తీరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,రోడ్డు నిర్మాణం కోసం దశాబ్దాల చరిత్ర కలిగిన వృక్షాలను కూకటివేళ్ళతో కూల్చుతుండడం ఆందోళన కలుగించే విషయం,ఫిర్యాదు అందినా,పలు పత్రికల్లో పతాక శీర్షికలో వార్తలు వెలువడ్డా రోడ్డు నిర్మాణం పనులకు అడ్డుకట్ట పడడం లేదు ఆందోళన కలిగించే విషయం.

### ప్రభుత్వ భూమిలో రోడ్డు వేయాలంటే ఎన్ ఓ సి తప్పని సరి..

బౌరంపేట సర్వే నంబర్ 166 పలు బై నంబర్ల ద్వారా సుమారు 542.19 ఎకరాలు విస్తరించి ఉంది,అందులో కొంత రక్షణ శాఖకు ఎక్స్ సర్వీస్ మేన్స్ కింద కేటాయించగా,కొంత భాగాన్ని పోలిటికల్ సఫరర్స్ కేటాయించారు,వాటిలో పొలం దున్నుకొని పంటలు పండించుకోవాల్సి ఉంటుంది,శివారు ప్రాంతాల్లో భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో కొందరు లబ్దిదారులు అడ్డదారిలో అమ్ముకొనేందుకు ప్రయత్నిస్తుండగా అధికార పార్టీ నాయకులు వారికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి,రెవెన్యూ రికార్డుల ప్రకారం అసైన్డ్ భూములుగా ఉండడంతో నిర్మాణాలు చేపట్టాలంటే కలెక్టర్ నుండి ఎన్‌ఓసి తప్పని సరి,అధికార పార్టీ నాయకుల అండతో ఎటువంటి ఎన్‌ఓసి పొందకుండా బడా నిర్మాణ సంస్థలు,విద్యా సంస్థలు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కొల్లగొడుతుండడం ఇక్కడ పరిపాటిగా మారింది..

### గుట్టు చప్పుడు కాకుండా అదనపు కలెక్టర్ ఫీల్డ్ విజిట్

రెవెన్యూ,మున్సిపల్ అధికారులు తమకు సంబంధం లేదు అంటూనే సదరు నిర్మాణ దారులకు పారోక్షంగా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, అదనపు కలెక్టర్ స్థాయి అధికారి ఫీల్డ్ విజిట్ చేయాలంటే అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు,మీడియా కు సమాచారం అందించాల్సి ఉంటుంది,ఫీల్డ్ విజిట్ చేసినట్టు కనీసం పత్రికా ప్రకటన విడుదల చేయాల్సి ఉంటుంది,గుట్టు చప్పుడు కాకుండా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఫీల్డ్ విజిట్ చేయడంతో బడా నిర్మాణ సంస్థలకు పరోక్షంగా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### విచారణ అధికారిగా ఆర్డీఓ...అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

బౌరంపేట సర్వే నంబర్ 166 ప్రభుత్వ భూమిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై మేడ్చెల్ జిల్లా ఆదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని వివరణ కోరగా తహసీల్దార్ తో కలిసి విచారణ చేసినట్టు తెలిపారు,కలెక్టర్ ఆదేశాలతో మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాం ప్రకాష్ ను విచారణ అధికారుగా నియమించామన్నారు,రిపోర్ట్ ఆధారంగా చర్యలు ఉంటాయని తెలిపాడు.

## ఖిలాడి లేడీ... అరెస్ట్

### అధిక వడ్డీ ఆశ చూపి చీటింగ్

### డీఎస్పీ రాజశేఖర్ రాజు


మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



అధిక వడ్డీ, లక్కీ స్కీముల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఖిలాడి లేడీ తోపాటు మరో నిందితుణ్ణి మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి పలు డాక్యుమెంట్స్,బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు వివరాలను డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన బండి సంధ్య, సుందర్ నగర్ కు చెందిన అవిరెండ్ల అఖిల్ లు ఈజీ మనీ కోసం అధిక వడ్డీలు ఆశ చూపి మిర్యాలగూడ, నేరేడుచర్ల ప్రాంతాలకు చెందిన కొందరీ నుండి సుమారు 32 లక్షలు వసూలు చేసి కొంతకాలం వడ్డీలు చెల్లించి తరువాత మోసం చేశారన్నారు. ఈ మోసాన్ని నుండి కప్పిపుంచేందుకు ఫ్రెండ్స్ ఎంటర్ ప్రైజెస్ పేరుతో లక్కీ డ్రా స్కీములను మొదలుపెట్టి భారీ బహుమతులు ఆశ చూపి సుమారు 72 మంది వద్ద ఒక్కొక్కరి నుండి నెలకు రూ.1,000 చొప్పున లక్షల రూపాయలు వసూలు చేశారన్నారు. ప్రకటించిన బహుమతులు అందించకపోగా బోర్డు తిప్పేయడంతో మోసపో యిన బాధితులు ఒన్ టౌన్ పోలీసులను ఆశ్రయించి పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేసి నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ అధిక వడ్డీకి ఆశపడి ప్రజలు మోసగాళ్ళ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. లక్కీ స్కీమ్లు, చిట్టీలు, ఆధిక వడ్డీల పేరుతో ఆర్థిక నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు సిహెచ్ మోతిరామ్, సోమనర్సయ్య, ఎస్ఐ ఎ.సైదిరెడ్డి, కానిస్టేబుల్స్ ఎన్.శ్రీను, బి.ప్రసాద్, ఎన్.సంధ్యలను అభినందించారు.

## నీళ్ల కోసం రోడ్డుపై నిరసన తెలిపిన విద్యార్థులు

చింతలపాలెం /మేళ్లచెరువు అక్షిత ప్రతినిధి



సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు మెయిన్ రోడ్డు కోదాడ వెళ్లే రహదారిపై రెండు గంటల వరకు నిరసన వ్యక్తం చేయటం జరిగింది. హాస్టల్లో స్నానాలు చేయడానికి , బాత్రూం కి పోవడానికి నీళు రావడంలేదని ఈ విషయంలో ప్రిన్సిపాల్ కి ఎన్నిసార్లు విన్నవించిన అసలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ జామ్ కావటంతో మేళ్లచెరువు పోలీస్ సిబ్బంది అక్కడి చేరుకొని విద్యార్థులకు నచ్చచెప్పి సమస్యను పరిష్కరిస్తామని విద్యార్థులను హాస్టళ్లకు పంపించడం జరిగింది.

## పాలమూరు యూనివర్సిటీని సందర్శించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :

పాలమూరు యూనివర్సిటీని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా, టెక్నికల్ విద్య కమిషనర్ ఏ దేవసేనలు సందర్శించారు. ఇటీవల ప్రభుత్వం పాలమూరు యూనివర్సిటీకి లా అండ్ ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేసిన విషయం విధితమే. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీలో గల విద్యార్థులకు ఏ విధంగా సౌకర్యాలు అందుతున్నాయో అని స్పోర్ట్స్ కాంప్లెక్స్ ని, గ్రీనరీని, లైబ్రరీలో బుక్సను, హాస్టల్స్ ను తదితర అంశాలను వీసీ ఆచార్య జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య పూసరమేష్ బాబు లతో కలిసి పరిశీలించారు. యూనివర్సిటీలో అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, ఆహ్లాదకర వాతావరణం ఉందని కితాబులిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె ప్రవీణ ప్రిన్సిపాల్స్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్ రవికాంత్, బోధన బోధనేతర సిబ్బంది ఉన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# టాలీవుడ్ హీరోలపై జెనీలియా ప్రశంసల వర్షం..

## ఎన్టీఆర్ టాలెంట్ చూసి షాక్

'బాయ్స్' సినిమాతో తెలుగు సినీ ప్రపంచంలో అడుగుపెట్టి, 'బొమ్మరిల్లు' హాసినిగా ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అందాల తార జెనీలియా. బొమ్మరిల్లు చిత్రం ఆమెని తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గర చేసింది. 'సత్యం', 'సై', 'హ్యాపీ' వంటి చిత్రాలలో నటనపరంగా ఎంతగానో ఆకట్టుకుంది. ఆ తరువాత 'ఢీ', 'రెడీ', 'కొత్త బంగారు లోకం' వంటి హిట్ చిత్రాల్లో నటించిన జెనీలియా, తన కెరీర్ పీక్‌లో ఉండగానే సినిమాలకు గుడ్‌బై చెప్పేసి వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇచ్చింది. 2012లో వచ్చిన 'నా ఇష్టం' సినిమా తర్వాత వెండితెరకు దూరమైంది. బాలీవుడ్ నటుడు రితీష్ దేశ్‌ముఖ్‌ను పెళ్లి చేసుకుని కొన్నేళ్ల పాటు వైవాహిక జీవితానికి ఎక్కువ ప్రధాన్యత ఇచ్చింది. ఇప్పుడు తిరిగి నటనపై దృష్టి పెట్టింది. ఇటీవల అమీర్ ఖాన్‌తో కలిసి 'సితారే జమీన్ పర్' అనే చిత్రంలో ముఖ్య పాత్ర పోషించిన జెనీలియా, ప్రస్తుతం 'జూనియర్' అనే సినిమాతో అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఆమె ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటి నుంచి నేను ప్రాధాన్యత ఉన్న పాత్రలకే సైన్ చేస్తాను. అవసరమైతే ఆ పాత్రల కోసం ఆడిషన్స్ ఇచ్చేందుకు కూడా సిద్ధం అంటూ జెనీలియా పేర్కొంది.





# పాట రాసిన రామ్

మన హీరోలు పాటలు పాడటం కామనే కానీ..రాయడం మాత్రం అరుదనే చెప్పాలి. తన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' కోసం హీరో రామ్ గీత రచయితగా అవతారమెత్తారు. భావోద్వేగభరితమైన ఓ పాటకు లిరిక్స్ అందించారు. ఈ పాటను స్వరకర్త అనిరుధ్ ఆలపించడం మరో విశేషమని మేకర్స్ తెలిపారు. 'గీత రచయితగా రామ్ తొలి ప్రయత్నమిది. చక్కటి భావాలు కలబోసి ఆయన అద్భుతమైన పాట రాశాడు. ఈ సాంగ్ విజువల్స్, లొకేషన్స్ అన్నీ మెస్మరైజింగ్‌గా అనిపిస్తాయి. ఈ నెల 18న ఈ పాటను రిలీజ్ చేయబోతున్నాం' అని చిత్రబృందం పేర్కొంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మరోవైపు పోస్ట్‌ప్రొడక్షన్స్, ప్రమోషనల్ కార్యక్రమాల్ని మొదలుపెట్టారు. సినిమా హీరో అభిమాని కథగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీశర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. వివేక్-మెర్విన్ సంగీతాన్నందిస్తున్నారు.



# 'ప్యారడైజ్'లో నాయికగా

ప్రస్తుతం ఇండస్ట్రీలో లక్కీయెస్ట్ హీరోయిన్ ఎవరంటే అందరూ ఠక్కున భాగ్యశ్రీ బోర్సే పేరే చెబుతున్నారు. 'మిస్టర్ బచ్చన్'తో తెలుగులో అరంగేట్రం చేసిందీ భామ. ఆ సినిమా పెద్దగా ఆడకపోయినా ఈ అమ్మడికి మాత్రం కావాల్సినంత గుర్తింపు దక్కింది. చూడగానే ఆకట్టుకునే చక్కటి రూపం, స్క్రీన్‌ప్రజెన్స్‌తో ఈ మరాఠీ సుందరి యువత హృదయాల్ని గెలుచుకుంది. ఇప్పుడీ సొగసరి విజయ్ దేవరకొండ సరసన 'కింగ్‌డమ్'తో పాటు రామ్ సరసన 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రంలో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం నాని 'ప్యారడైజ్' చిత్రంలో కూడా భాగ్యశ్రీబోర్సే కథానాయికగా ఖరారైందని తెలిసింది. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. 'ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానా కెళ్లి నడిచే శవాల కథ..' అనే సంభాషణతో విడుదలైన ఫస్ట్‌గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచింది. సికింద్రాబాద్ నేపథ్యంలో పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. కొద్దిరోజులుగా కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం భాగ్యశ్రీ బోర్సేను దాదాపుగా ఓకే చేసిందని ఫిల్మ్‌నగర్ టాక్. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# సంత్ తుకారామ్ జీవిత కథ

హీరో ఆదిత్య ఓం దర్శకుడిగా మారారు. 17వ శతాబ్దపు మరాఠీ సాధువు 'సంత్ తుకారామ్' జీవితం ఆధారంగా ఓ చిత్రాన్ని తెరకెక్కించారు. మరాఠీ నటుడు సుభోద్ భావే టైటిల్ రోల్‌ని పోషించారు. ఈ నెల 18న విడుదలకానుంది.సంత్ తుకారామ్ జీవితంలోని భక్తి, ప్రతిఘటన, విప్లవం వంటి అంశాలను చర్చిస్తూ ఆయన తాత్విక పరిణామ క్రమాన్ని ఈ చిత్రంలో ఆవిష్కరించామని, ప్రముఖ నటుడు ముఖేష్ ఖన్నా ఇచ్చిన వాయిస్‌ఓవర్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని ఆదిత్యం ఓం తెలిపారు. మరాఠీ, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు.

# 1980 నాటి తెలంగాణ కథ

1940లో ఒక గ్రామం, కమలతో నా ప్రయాణం, లజ్జా వంటి చిత్రాలతో విమర్శకుల ప్రశంసలందుకున్న దర్శకుడు నరసింహ నంది రూపొందిస్తున్న తాజా చిత్రం 'ప్రభుత్వ సారాయి దుకాణం'. దైవ నరేష్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మాతలు. సోమవారం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. షేక్స్పియర్ కథలోని పాత్రలను ఆధారంగా తీసుకొని తెలంగాణలోని ఓ మారుమూల ప్రాంతంలో జరిగే పొలిటికల్ ఫ్యామిలీ కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని..పగ, ద్వేషం, అసూయ, ప్రేమ వంటి వివిధ భావోద్వేగాలను ఆవిష్కరిస్తూ ఈ సినిమా సాగుతుందని, 1980ల నాటి పరిస్థితులను కళ్లకు కట్టామని దర్శకుడు నరసింహ నంది తెలిపారు. మూడేళ్లు ఎంతగానో శ్రమించి ఈ సినిమాను తెరకెక్కించామని, తప్పకుండా ప్రేక్షకుల్ని మెప్పిస్తుందని నిర్మాతలు పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎస్.ఎస్, రచన-దర్శకత్వం: నరసింహ నంది.






# పెద్ద వంశీ సినిమాలా ఉందన్నారు!

మనోజ్‌చంద్ర, మోనికా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో ప్రవీణ పరుచూరి తెరకెక్కించారు. ఇందులో ఆమె ఓ కీలక పాత్రను కూడా పోషించారు. ఈ నెల 18న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రవీణ పరుచూరి మాట్లాడుతూ 'నాకు డైరెక్షన్ చేయాలని ఎప్పటి నుంచో కోరిక ఉంది.యూఎస్‌లో ఫిల్మ్‌మేకింగ్‌కు సంబంధించిన కోర్స్ కూడా చేశా. 'కొత్తపల్లిలో ఒకప్పుడు' చిత్రంలో సూపర్‌నేచురల్ ఎలిమెంట్ ఉంటుంది. గ్రామదేవతల నేపథ్యంలో నడిచే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఈ సినిమాలో ఓ జాతర సీన్ 'పుష్ప-2'లోని సన్నివేశం తరహాలో పవర్‌ఫుల్‌గా ఉంటుంది' అని అన్నారు. ఇటీవల ప్రెస్‌మీట్‌లో ఒకరు.. ఈ సినిమా ట్రైలర్ పెద్ద వంశీ సినిమాల తరహాలో ఉందని చెప్పారని, దానిని పెద్ద కాంప్లిమెంట్‌గా భావిస్తున్నానని, యాక్షన్, మార్షల్ ఆర్ట్స్ నేపథ్యంలో సినిమాలు చేయాలనుకుంటున్నానని ప్రవీణ పరుచూరి చెప్పారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బంటు, జిల్లా. సమితి సభ్యులుగా రామలింగం





**మిర్యాలగూడ,**

నల్లగొండ జిల్లా 23వ జిల్లామహాసభ దేవరకొండ పట్టణంలో జరిగిన మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బంటు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అదేవిధంగా సిపిఐ నల్లగొండ జిల్లా సమితి సభ్యులుగా అంజనపల్లి రామలింగం ఎన్నుకున్నారు. పార్టీ ఉంచిన బాధ్యతను సక్రమంగా నెరవేస్తానని పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా చూస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న ప్రజావ్యతిరేక విధానాల మీద ప్రజలను సమీకరణ చేసుకొని పోరాటాలు చేస్తున్నామన్నారు. జిల్లా, మండలంలో ఉన్న సమస్యలు స్థానిక సమస్యల మీద పార్టీ నాయకత్వ పార్టీ సభ్యులను ప్రజలను కలుపుకొని పోరాటం చేస్తామని వారన్నారు.

# ఉదయ సముద్రం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు

## చెర్కుపల్లి శాంతి కుమార్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం వల్ల చౌడంపల్లి గ్రామానికి శూన్యం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెర్కుపల్లి శాంతి కుమార్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. చౌడంపల్లి గ్రామానికి చెందిన 90% రైతుల భూములు కోల్పోయినా ఉదయ సముద్రం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ఆయన అన్నారు. స్వంత ప్రక్క గ్రామామైనా బ్రహ్మ వెల్లంల చెందిన రాష్ట్ర రోడ్ల భవనాల , సినిమాటోగ్రఫీ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి చొరవ తిసుకుని రైతులకు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**కొండపాక అక్షిత ప్రతినిధి :**


సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలోని మొదటి రెండవ అంగన్వాడీ కేంద్రాలలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి, గ్రామ సంఘం ఆధ్వర్యంలో వివో అధ్యక్షురాలు మరియు మండల సమైక్య కోశాధికారి సిహెచ్ నవిత గారి ,అధ్యక్షతన గౌరవ జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారి, ఆదేశానుసారము మరియు డిఆర్డిఓ సిద్దిపేట గారి ,ఆదేశానుసారము అంగన్వాడి సెంటర్లలో మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు, పిల్లలు అందరు కూడా అంగన్వాడి యొక్క సేవలు వినియోగించుకోవాలని కోరారు అలాగే కార్యక్రమంలో భాగంగా హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి క్లస్టర్ సిసి యాకూబ్, అంగన్వాడి టీచర్లు పద్మ, రాధ మరియు వివోఏ నాగలక్ష్మి, ఆశ కవిత, అంగన్వాడి ఆయాలు, పాల్గొనడం జరిగింది అంగన్వాడి సెంటర్లకు హాజరైనటువంటి బాల బాలికలకు చాక్లెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు ,అందజేయడం జరిగింది.

# ఖేలో ఇండియా నిధులివ్వండి

## కేంద్రమంత్రికి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఖేలో ఇండియా నిధులివ్వాలంటూ .... కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయకు ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగింది. బుధవారం కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయను రామ్మోహన్ నాయుడుతో కలసి చంద్రబాబు కలిశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు-కు సహకరించాలని కోరారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణ హబ్ ఏర్పాటు-కు అవకాశం ఉందని, కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు-కు అవకాశాలున్నాయని, తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలో ఖేలో ఇండియా కింద నిధులిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.



# ఇక రెండు రోజులు ప్రజావాణి





## బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, జూలై 16 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గం, పట్టణ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి బుధవారం, శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. బుధవారం మున్సిపల్ ప్రత్యేక అధికారి ఛాంబర్ లో ప్రత్యేక అధికారి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ , డీఎస్పీ కె.రాజశేఖరరాజు, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ లతో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెవిన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులతో ప్రజా సమస్యల ఫిర్యాదుల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణ రూపకల్పన చేసినట్టు తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అంటు వ్యాధులు, విష జ్వరాలు సోకకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. వారానికి 5 వార్డుల చొప్పున మురుగు కాల్వల పూడిక తీత పనులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా వసతిగృహాలు, గురుకులాలు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల నుండి పట్టణానికి వచ్చే వారికోసం మౌలిక వసతుల కల్పన చేయనున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రాజీవ్ చౌక్ నుండి ఈదులగూడ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పట్టణంలోని బై పాస్ రోడ్డుపై నందిపాడు, చింతపల్లి ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు కొద్దిరోజులలోనే ప్రారంభం అవుతున్నాయన్నారు. కొన్ని సాంకేతిక సమస్యల వల్ల పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో గంజాయి నివారణ కోసం పోలీసుల ప్రత్యేక చెకింగ్ పరికరాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అర్ధరాత్రి 11 తర్వాత రోడ్లపైకి వచ్చేవారు గుర్తింపు పత్రాలు కలిగి ఉండాలని లేనిచో పోలీస్ వారు తగిన చర్యలు తీసుకుంటారన్నారు. పట్టణంలో శాంతి భద్రత కోసం పలు చోట్ల నూతనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలలో తల దూర్చుతూ రౌడీయిజం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. భూభారతిలో అన్ని భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఇంకా అర్హులను గుర్తించి పంపిణీ చేస్తామన్నారు. రేషన్ కార్డులు పెరిగినందున బియ్యం తీసుకునేందుకు ఇబ్బందులు లేకుండా మరి కొన్ని కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. సలహాలు సూచనలు ఏమి ఉన్నా తెలపాలన్నారు. నియోజకవర్గ ప్రధాన పట్టణ అభివృద్ధి కోసం మనందరం కలిసి పనిచేయాలని కోరారు. భూ భారతికి మిర్యాలగూడ డివిజన్ లో సుమారు 80,000 దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి పరిష్కరిస్తున్నామని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూమి కోల్పోయిన, ఇళ్లు పోయిన ఇప్పటివరకు 26 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. ఇసుక సమస్య లేకుండా చేస్తున్నామని ఆయన తెలిపారు. అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఎఇ నవీన్, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, టిపిబిఓ సాయితేజ? పర్యావరణ ఇంజనీర్ శ్వేత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

## ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం

## సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

## ఇచ్చిపుచుకునే వాతవరంలో చర్చలు జరిగాయన్న నిమ్మల

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## సాగుకు నీటి విడుదల చేయాలి



వార్త 8లో

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

గురువారం, 17 జూలై 2025 పేజీలు : 8

# రేషన్ కార్డుల దరఖాస్తులను పరిష్కరించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులపై వెంటనే విచారణ చేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చండూరు ఆర్డీవో శ్రీదేవికి సూచించారు. బుధవారం ఆమె చండూరు ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



వార్త 2లో



## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన... కోడూరు శివకుమార్ గౌడ్....

వార్త 8లో





## సమాజంలో కళాకారుల పాత్ర వెలకట్టలేనిది

వార్త 8లో

# మిర్యాలగూడ తహసీల్దార్‌గా ఎస్. సురేష్

**మిర్యాలగూడ, జూలై 16 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ తహసీల్దార్ గా ఎస్. సురేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు మాడ్గులపల్లి తహసీల్దార్ గా ఉన్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంచార్జి తహసీల్దార్ అయిన సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ నుండి చార్జీ తీసుకున్నారు. నెల రోజులుగా తహసీల్ కార్యాలయం ఇంచార్జి పాలనలో ఉంది.



# గురుకులాల్లో ఖాళీలు, బ్యాక్ లాగ్ సీట్లను భర్తీ చేయాలి

**చిన్న చిన్న సమస్యలకు గురుకులాల సెక్రటరీ దగ్గరకు వెళ్ళండని తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టొద్దు**

**మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్**





వార్త 2లో



## రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

వార్త 8లో

# రేషన్ కార్డుల దరఖాస్తులను పరిష్కరించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులపై వెంటనే విచారణ చేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చండూరు ఆర్డీవో శ్రీదేవికి సూచించారు. బుధవారం ఆమె చండూరు ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.భూభారతి కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అంతేగాక దరఖాస్తులను పరిశీలి ంచారు. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు భూభారతి దరఖాస్తులను కేటగిరి వారిగా విభజించుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ పరిధిలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి తగు సూచనలు చేశారు. రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తులన్నిటి పై తక్షణమే తగు విచారణ చేయించి పరిష్కరించాలన్నారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ ఆర్డిఓతో మాట్లాడి తెలుసుకున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,చండూర్ ఆర్డీవో శ్రీదేవి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడిని ఖండించిన బీసీ నేతలు

**వనపర్తి,అక్షిత ప్రతినిధి:**



గత ఆదివారం హైదరాబాద్‌లోని తీన్మార్ మల్లన్న ఆఫీసుపై కల్వకుంట్ల కవిత అనుచరులు, జాగృతి నేతలు దాడికి పాల్పడి ఫర్నిచర్‌తో పాటు సీసీ కెమెరాలు, రికార్డింగ్ పరికరాలను ఎత్తుకెళ్లిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ దాడిని ఖండిస్తూ, బుధవారం తీన్మార్ మల్లన్న ఆఫీస్ కు పలువురు బీసీ నేతలు వెళ్లి సంఘీభావం తెలిపారు.దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్నకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా వాల్మీకి అధ్యక్షులు తిరుమలేష్ నాయుడు, తీన్మార్ మల్లన్న టీం వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, బీసీ నేతలు రాజు, శ్రీధర్, సుధాకర్, శరన్, గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి పెన్షన్ దారుల ఆవేదన సభ..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



ఎమ్మార్పీఎస్ వి హెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగస్టు 13వ తేదీ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బోద కాలు వారు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పెన్షన్దారుల సన్నాహక సభ నేరేడుమెట్ ఎస్ఎస్ గార్డెన్ లో సభకు బయలుదేరి వెళ్లిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు కాకముందు వికలాంగులకు 6000 అలాగే వృద్ధులు వితంతువులకు 4000 పెన్షన్ అమలు చేస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్న కాలయాపన చేస్తున్నటువంటి ప్రభుత్వానికి కృష్ణ మాదిగ ఆగస్టు నెల వరకు పెన్షన్లు ఇప్పటివరకు బాకీ ఉన్న పెన్షన్లతో పాటు అన్ని పెన్షన్లు పెంచి ఇవ్వాలి మరియు పెంచాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ ఇసురం రమేష్ మాదిగ మహిళా సమాఖ్య మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి తదితరులు పాల్గొన్నారు..

# ప్రభంజన్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన: పొన్నాల...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్... కుటుంబ సభ్యులను ఫోన్ లో పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన... మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య , జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి , జనగామ ఏరియా ఆసుపత్రిలో మార్చురిలో భద్రపరచిన ప్రభంజన్ యాదవ్..పార్థివ దేవాన్ని సందర్శించి నివాళులర్పించిన... చెరుకు సుధాకర్, జనగామ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్...



# గురుకులాల్లో ఖాళీలు, బ్యాక్ లాగ్ సీట్లను భర్తీ చేయాలి

### చిన్న చిన్న సమస్యలకు గురుకులాల సెక్రటరీ దగ్గరకు వెళ్ళండని తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టొద్దు

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్

**మిర్యాలగూడ, జూలై 16 అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో పూర్తిగా విఫలమైందనీ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేశ్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లిక్కర్ శాఖకు మంత్రిని కేటాయించి విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు గురుకులాలలో చదువుతున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో ఖాళీగా బ్యాక్ లాగ్ సీట్లను భర్తీ చేయకపోవడం వల్ల పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ ఉచిత విద్యను దూరం అవుతున్నారని తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు వేలాది రూపాయలతో ప్రైవేట్ పాఠశాల పంపించి విద్యార్థులను చదివిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులు సీట్ల సర్దుబాటు విషయంలోనూ ట్రాన్స్ఫర్ల విషయంలోనూ ఎలాంటి చిన్న తప్పు ఉన్న మాకేమి సంబంధం లేదు గురుకులాల సెక్రటరీ కలవండి అంటూ జిల్లాలో ఉన్న గురుకులాల సెక్రటరీలు ఆర్సిఓలు పేద మధ్యతరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్రంలో సంబంధిత శాఖల మంత్రులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే ఖాళీగా వున్నా గురుకులాల సీట్ల విషయంలో, ట్రాన్స్ఫర్ లో విషయంలో గురుకులాల సెక్రటరీలు, జిల్లా ఆర్సిఓలకు కనీస పరిమితులతోనైనా వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో అన్ని గురుకులాల సెక్రటరీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు శంకర్ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్ జిల్లా కమిటీ సభ్యులు ధీరావత్ వీరన్న, సంపత్, నుమన్, డివిజన్ నాయకులు మనీ, కుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న కు సంఘీభావం తెలిపిన శేరిలింగంపల్లి జాక్ సభ్యుల

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: ఇటీవల జాగృతి కార్యకర్తల దాడిలో గాయపడిన ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న కు శేరిలింగంపల్లి జాక్ సభ్యులు బుధవారం రోజు సంఘీభావం తెలిపారు. క్యూ న్యూస్ ఆఫీస్ లో కలిసి బీసీ ల కోసం, పేద ప్రజల కోసం పోరాడుతున్న మల్లన్న పై దాడి చేయడం క్షమించ రానీదని, జాగృతి కార్యకర్తలు చేసిన దాడి కాదని, అది కొందరు వ్యక్తులు వెనుక ఉండి చేపించిన దాడి అని ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గౌలిదొడ్డి బసవతారక నగర్ వాసులకు అండగా నిలబడి పోరాడిన వ్యక్తి మల్లన్న అని అయనకు మేమంతా అండగా ఉంటామని తెలిపారు. మరోసారి ఇలాంటి దాడులు ఎవరు చేసినా ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అందరూ భాధ్యతాయుతంగా మసులుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకెట్ బి. రమేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, మహిళా నాయకురాళ్లు విజయలక్ష్మి, ఉత్తులూరి సంగమ్మ, వాసుకి, ఉత్తులూరి శ్రీలత, మంగుబాయి, జయమ్మ, తపస్సి బేగం, సజీదా బేగం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి , మంత్రులు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. బుధవారంరోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ థీమ్ పార్కును డిప్యూటీ కమిషనర్ శ్రీమతి శశిరేఖ ,స్థానిక నాయకులతో కలసి పార్క్ అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి,పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి నియోజ కవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని, అధికారుల సమన్వయంతో, పార్కులు, రోడ్లు,డ్రైనేజీలు,నీటి సరఫరా వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ కర్తవ్యమని,ప్రతి ఒక్క పౌరుడు మెరుగైన జీవన ప్రమాణాలను పొందేలా చర్యలు తీసుకుంటు న్నామని,ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు మిరియాల రాఘవరావు,కట్ల శేఖర్ రెడ్డీ,మిరియాల ప్రీతం,శ్రీనివాస్, రాజేశ్వరగౌడ్, ప్రభాకర్, శంకర్, కిషోంా్,మోసిన్, రవి ,ప్రసాద్,హెల్త్ ఆఫీసర్ రవి,కిరణ్,శ్రీనువాస్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# స్నేహమంటే ఇదేరా...!

**శ్రీకాంత్ కుటుంబానికి 55 వేల ఆర్థిక సహాయం...!!**

**మానవ సంబంధాల్లో అత్యంత పవిత్రమైనది స్నేహబంధం...!!!**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలోని జడ్పీఎస్ఎస్ 2000-2001 బ్యాచ్ ఎస్ ఎస్ సి విద్యార్థులు... తమ చిన్ననాటి మిత్రుడు కుందారపు శ్రీకాంత్ అనారోగ్యం తో మృతిచెందగా వారి ఇద్దరి పిల్లల పై చదువులకోసం 55,000/- రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని చెప్పి భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్నేహితులంటే కేవలం సంతోషాలను మాత్రమే కాదు, కష్టాలను కూడా పంచుకుంటామని ఎస్ ఎస్ సి 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిరూపించి ఆదర్శనంగా నిలిచారు. ఆర్థిక సహాయ కార్యక్రమంలో ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు... కె రాజు, జి.చంద్రమౌళి, వి నర్సింహ రెడ్డి, ఏం. బాలకృష్ణ, పి. బాలు, ఏం. శ్రీను, మల్లేష్, బేజాడి లు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి 100 గదుల సత్రానికి విరాళం




**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

హైదరాబాదులోని కాచిగూడ చెప్పల్ బజార్ కు చెందిన అందేలా నవీన్ స్వప్న యాదవ్ దంపతులు బుధవారం శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి 100 గదుల సత్ర నిర్మాణంలో భాగంగా 15 లక్షల రూపాయలు చెక్కు ద్వారా ఆలయ ఏఈఓకి అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లింగంపల్లి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్, అర్చకులు భాస్కర్ , హైదరాబాద్ యాదవ సంఘం నాయకులు బండారి దుర్గరాజు యాదవ్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, రూమ్స్ ఇన్చార్జ్ వెంకటాచారి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్**

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి కొమురవెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల %దీ=రా% పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తానని చెప్పి ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా మోసం చేసినందుకు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారా.ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇల్లు నిర్మించుకోవడం కోసం ఒక్కో లబ్ధి దారునికి ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తూ ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించి పేద ప్రజలు గృహవసతిఏర్పరచుకోవడానికిప్రకటించినస్కీంలబ్ధిదారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో లేకుండా అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి మోసం చేసిన కేసీఆర్ ఫోటో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోటో పెట్టి తమ పార్టీ ఏదో సాధించినట్టు పాలాభిషేకం చేయడం సిగ్గుచేటు అని అన్నారు,బీఆర్ఎ స్ఎమ్మెల్యేలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చినవి అని ఉన్నారు, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే గులాబీ పార్టీ వాళ్లు చేస్తున్న హడావిడిని చూసి జనాలు నవ్వుకుంటున్నారన్నారు.

# జిల్లా మహాసభకు బయలుదేరిన దివ్యంగులు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా కేంద్రం లో నిర్వహించ తలపెట్టున దివ్యంగుల జిల్లా మహాసభ కు జనగామ నియోజకవర్గంలోని (చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి దూలమిట్ట) నాలుగు మండలాల ఇంచార్జ్ గడిపే బాలనర్సయ్య మాదిగ ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశనికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న దివ్యంగులకు 6016 పెన్షన్, వితంతువులకు 4016 పెన్షన్ అమలు చేయడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని అమలు చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు దివ్యంగుల సన్నాహక మహాసభ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జంగిటి యాదగిరి మాదిగ,కొక్కొండ రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు భూమిగారి మధుకర్ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు కొమురవెల్లి బాలనర్సు, మల్లిగారి బానుప్రసాద్, ప్రేమలత, రేణుక,పోసవ్వ, శరవ్వ, సుశీల,కనకవ్వ, లక్ష్మి, తదితరులు ఉన్నారు .

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రానికి చెందిన గాదెపాక నారయ్య గత కొన్ని రోజుల ముందు నుండి గుండె సమస్యతో బాధపడుతూ అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ కి గురయ్యాడు. గ్రామస్తుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెల శివారెడ్డి తన దాతృత్వ హృదయంతో స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం కోసం నారయ్య కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఏదుల్ల రాములు, సైదులు, గాదేపాక రమేష్, మల్లయ్య, శ్రీకాంత్, నవీన్ , పెద్దులు, మధు, మారయ్య తదితరులు హాజరయ్యారు.





# ఆహార భద్రత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన శాసనసభ్యులు, కలెక్టర్...!

**ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే..మొట్టమొదటిగా జనగాంలో ప్రారంభమైన పంపిణీ...!!**

**ప్రజా సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం...!!!**

**నియోజకవర్గ అభివృద్దెనా ఎజెండా....**

**స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి...!!!!**

**చిరకాల వాంఛ నెరవేరింది...**

**ఇది నిరంతర ప్రక్రియ....**

**కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!!!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

చరిత్రలో నిలిచిపోయే విధంగా సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతున్నాయని...స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. జాఫర్గడ్ మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా ప్రజా



ప్రభుత్వం నడుస్తుందన్నారు గత పది సంవత్సరాలుగా ఎంతోమంది నిరుపేదలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని. ..వారికిరేషన్ కార్డులను పంపిణి చేసి మనస్ఫూర్యాన్ని అందించాలని ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా జనగామ జిల్లాలోని జఫర్ఘడ్ మండలం లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు ఈరోజు ఒక పండుగ వాతావరణం నెలకొందని....గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు ల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ లబ్ధిదారులు తిరుగుతూ ఇబ్బందులు పడే వారని...ప్రభుత్వం ఏర్పడగానే.. ప్రజాపాలన లో, మీ సేవ లో అలాగే నేరుగా అధికారులకు రేషన్ కార్డు మంజూరు కోసం వచ్చిన దరఖాస్తుల విచారణ అనంతరం అర్హులైన వారికి పంపిణి చేస్తున్నామన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్టమొదటి గా పేద లబ్ధిదారులకు రేషన్ కార్డు లను పంపిణి చేసేందుకు కృషి చేసిన కలెక్టర్, అదనపు కలెక్టర్ జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా శాసనసభ్యులు అభినందించారు పేదల కోసం వినూత్న సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు నేడు మహిళలు ఎంతో ఆనందం గా వారి అవసరాల కోసం ఉచిత బస్సు సౌకర్యాన్ని వాడుకుంటూన్నారని.. అలాగే పేద వాళ్ళకు 200 యూనిట్ ల వరకు కరెంట్ ను ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందన్నారుపేద వాళ్ళు కూడా కడుపు నిండా అన్నం తినాలని ఆహార భద్రత కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణి చేస్తున్నామన్నారు.. ఇది చరిత్ర లో మిగిలిపోయే నిర్ణయమన్నారు ఇల్లు లేని నిరుపేదోళ్లకు.. ఇల్లు మంజూరు చేసి ప్రతీ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు అర్హులై ఉండి , ఇల్లు మంజూరు కానీ వాళ్ళు ఇంకా ఉన్నారని...వాళ్లకు కూడా రెండవ విడత లో ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామన్నారు ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాల అమలు కేవలం మన తెలంగాణ లోనే జరుగుతున్నాయన్నారు రైతులను అప్పుల ఊబి లో నుండి బయట కు తీసుక రావాలని..పంట రుణాలు అందించామని..సన్నాలని పండించాలని ప్రభుత్వం రైతుకు క్వింటాల్ కి 500 బోనస్ కూడా ఇస్తుందన్నారు త్వరలోనే అర్హులైన వారికి వితంతు, వృద్ధాప్య పెన్షన్ లను అందిస్తామన్నారు 8 లక్షల కోట్ల అప్పు ఉన్న.... సంక్షేమ పథకాలను ఆపకుండా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నదన్నారు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కి పెద్ద ఎత్తున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. త్వరలోనే అన్ని రోడ్లకు మరమ్మత్తులు చెపడతామని, డబల్ రోడ్ నిర్మాణాలు జరుగుతాయాన్నారు. వచ్చే రెండు నెలల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల



నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. సంవత్సరం లోపు నియోజకవర్గ రూపురేఖలు మారుతాయన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.... ఎందరో నిరుపేదల చిరకాల వాంచ నెరవేరిందన్నారు. రెండు విడుతలలో రేషన్ కార్డులను అందించేందుకు కార్యాచరణను మొదలుపెట్టామన్నారు. మీ సేవలో పెండింగ్ ఉన్న దరఖాస్తులతోపాటు రెగ్యులర్ గా వచ్చే దరఖాస్తులను కూడా విచారించామని.. అలాగే ప్రజాపాలన,గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఈరోజు నుంచి జిల్లాలో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. అన్ని విధాలుగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించే విధంగా అధికారులు కృషి చేశారన్నారు. జాఫర్గడ్ మండలంకి సంబంధించి.. 648 కొత్త రేషన్ కార్డులను పంపిణి చేస్తున్నామన్నారు. అలాగే 859 మంది ని కొత్తగా రేషన్ కార్డు లో చేర్చామన్నారు. ఒక్క జఫర్గడ్ మండలంలో . 7లక్ష 49 వేల కేజీ ల సన్న బియ్యం పంపిణి చేస్తున్నామన్నారు. జిల్లా మొత్తం 1,63,283 కార్డు లు ఉండగా... 7,604 మందికి కొత్త రేషన్ కార్డులు 14880 మంది ని కొత్తగా రేషన్ కార్డు లో నమోదు చేశామన్నారు. ఇది నిరంతరం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం మండలం లోని ఇంటర్ కాలేజ్ లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, ఆర్డిఓ, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బొడ్డు బాబురావుకు అడిషనల్ డీసీపీ తేజావత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సకల కళల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో కళాకారుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నాడు నేలకొండపల్లిలోని సాయిబాబా మందిరంలో జరిగింది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన విద్యా సేవా ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డుల గ్రహీత బొడ్డు బాబురావు ని హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. బొడ్డు బాబురావు ఇప్పటికి 52 సార్లు రక్తదానం చేయటమే కాక నవోదయ సైనిక్ స్కూల్ ఎస్సీ ఎస్టి బీసీ గురుకులాల్లో మైనార్టీ వెల్ఫేర్ తదితర విద్యాలయాల్లో విద్యార్థులను చేర్పించినందుకుగాను సమాజంలో అనేక అవగాహన కార్యక్రమాలలో తన వంతు పాత్ర పోషించినందుకు కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరుకులు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పాలు పంపిణీ చేసినందుకు గాను ఈ సన్మానం చేస్తున్నట్లు తేజావత్ రాందాస్ నాయక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మేరె నాగేశ్వరరావు మహేశ్వర నాగేశ్వరరావు కట్టెకోల వెంకటేశ్వర్లు తెల్లగొర్ల లింగస్వామి కట్టెకోల చిన్ని కృష్ణయ్య తేజావత్ భిక్షం నాయక్ కళాకారిణి కొమ్ము రమ తదితరులు పాల్గొన్నారు.

# వేచరేణి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు నూతన చట్టాల గురించి అవగాహన



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి,గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన కొమురవెల్లి ఎస్ఐ రాజు, హుస్నాబాద్ షీటీమ్ బృందం.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దు.ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100 కు లేదా పోలీసులకు సమాచారం అందించాలి.సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి. కొమురవెల్లి ఎస్ఐ రాజు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా బుధవారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు,బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు,సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్,అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలి

**-తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ**

**-ఆదర్శ పాఠశాలల్లో విద్యా బోధనకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి**

**-పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 పాఠశాలలను 2 క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలి**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మనమంతా ధృడచిత్తంతో పని చేయాలన్నారు.తెలంగాణ విద్యా కమీషన్ తరపున ప్రభుత్వానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేశామని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ సరిగ్గా జరిగేలా ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని అన్నారు. ఈ దిశలో 11 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు అందులో 2 పాఠశాలలను క్యాటగిరి ఒకటి క్రింద 9 పాఠశాలలను క్యాటగిరి రెండుగా విభజించాలని అన్నారు. క్యాటగిరి 1 లోని రెండు పాఠశాలలను ఎంపిక చేసి వాటిలో 1000 నుంచి 1200 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లైబ్రరీ ల్యాబ్స్ స్పోర్ట్స్ కిచెన్ డైనింగ్ హాల్ కాంపౌండ్ వాల్ వంటి వివిధ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు.క్యాటగిరి 2 లోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో కోటి నుంచి 2 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. క్యాటగిరి 1 లో సిరిపురం జమలాపురం పాఠశాలలను ఎంపిక చేస్తున్నట్లు వీటిని పూర్తిస్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేయాలని విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు.క్యాటగిరి 1 లోని 2 పాఠశాలల్లో 25 నుంచి 30 తరగతి గదులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పోరేట్ స్థాయిలో తరగతి గదులను డిజైన్ చేయాలని గ్రీన్ బోర్డు డ్యూయల్ డెస్క్ ఫ్యాన్ లైట్లు ఏర్పాటు చేయాలని తరగతి గదిలో వెంటిలేషన్ ఉండాలని విద్యుత్ వైరింగ్ పక్కాగా జరగాలని అన్నారు. పాఠశాలలో పిల్లలు క్లాస్ రూమ్ వెళ్ళే వాక్ వే కలర్ ఫుల్ గా ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో గ్రంథాలయం ల్యాబ్స్ స్పోర్ట్స్ సౌకర్యాలు కామన్ గా నిర్మించాలని తెలిపారు.పాఠశాలలో కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా వుండాన్నారు.పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వేసే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని మార్కెట్ రేటుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయాలని అన్నారు.ఈ కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే 30 మంది సభ్యులు ఉండాలని వీరిలో 50 శాతం తప్పనిసరిగా మహిళలు ఉండాలని అన్నారు.పాఠశాల అభివృద్ధి పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆమోదించాలని చెక్కుల ద్వారానే చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.పాఠశాలలోని ఒక్కో విద్యార్థి నుంచి నామినల్ గా వేయి రూపాయల ఫీజు వసూలు చేసి స్కూల్ కార్ఫస్ ఫండ్ సృష్టించాలని భవిష్యత్తులో ఎటువంటి మరమ్మత్తు పనులు పాఠశాల నిర్వహణ కోసం ఆ నిధులు వినియోగించాలని అన్నారు.పీఎం శ్రీ సమగ్ర శిక్ష అభియాన్ ఉపాధి హామీ నిధులను పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 మండలాల్లో ఎంపిక చేసిన 11 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు క్రింద సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు.దీనిని ప్రత్యేక శ్రద్దతో అమలు చేయాలని అన్నారు.11 ప్రభుత్వ పాఠశాలలను ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన కార్యక్రమంలో ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 11 పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్యాటగిరి 1 లో అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. క్యాటగిరి 2 లో ఉన్న 9 పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ విద్యా శాఖ ఈఈ విన్సెంట్ రావు మండల విద్యా శాఖ అధికారులు విద్యా శాఖ డిఈ లు ఏఈ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన వంటేరు...



**కొండపాక అక్షిత ప్రతినిధి :**

ఇటీవల బందారం గ్రామంలో ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి బిఆర్ఎస్ పార్టీ బందారం గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు దుద్దెడ ఎల్లా గౌడ్ తల్లి లచ్చుమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది రిటైర్డ్ హెడ్మాస్టర్ చింతల బాల నరసయ్య మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల యాదగిరి, చింతల వెంకటయ్య గార్ల తల్లి చింతల చిన్న లక్ష్మి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.వీరి ఇరువురి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ రాగల దుర్గయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ గారితో కలిసి బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి గారు పరామర్శించి ఆ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టే ఐలయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు నీల వెంకటేష్, మీసం నర్సింలు, కోడెల మల్లేశం, బట్ట కనకయ్య, రాగుల నరసింహులు, భీమయ్య, చెప్యాల వెంకటేష్, రాగుల బిక్షపతి, చిక్కుడు బాను, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.....

# తపాస్ పల్లి విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటన

## ఉత్సాహంగా పొలంలో నాట్లు వేసిన విద్యార్థులు ఉపాధ్యాయులు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

విద్యార్థులకు పుస్తక పరిజ్ఞానంతో పాటు, క్షేత్రస్థాయి పర్యటనలు కూడా ముఖ్యమే అనికొమురవెల్లిమ ండలం తపాస్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలప్రధానోపాధ్యాయుడు ఎండీ అశ్రఫ్ తెలిపారు. అనుభవం ద్వారా నేర్చుకునే విషయాలు వారికి ఎక్కువ కాలం గుర్తుంటాయన్నారు. సహ పాఠ్య ప్రణాళికలో భాగంగా తపాస్ పల్లి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. గ్రామ సమీపంలోని ఓ రైతు పొలానికి వెళ్లి వరి నాట్లు వేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పొలంలోకి దిగి ఉత్సాహంగా వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి దున్నడం, వరి నారు పెంపకం, వరి నాట్లు, పంట చేతికందే వరకు వివిధ దశల్లో జరిగే సాగు విధానాలను తెలుసుకున్నారు. మనం తినే ఆహారం వెనుక రైతులు ఎంత కష్టపడతారో ప్రత్యక్షంగా విద్యార్థులకు ఈ పర్యటన ద్వారా అవగాహన కల్పించినట్టు ఉపాధ్యాయులు రాంచంద్రారెడ్డి, లక్ష్మయ్య, మహేందర్ రెడ్డి తెలిపారు.





# దేవరకొండ నియోజకవర్గంలో ఎస్సీలకు ఎంపీపీ జడ్పిటిసి రిజర్వేషన్ స్థానాలు కేటాయించాలి



## ఎస్సీలకు ఎంపీపీ జడ్పిటిసి స్థానాలు కేటాయించాలని ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న ఎస్సీ నాయకులు

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

స్థానిక సంస్థల ఎన్నికలలో దేవరకొండ నియోజకవర్గం లో రెండు ఎంపీపీ, జడ్పీటీసీ రిజర్వేషన్ స్థానాలు ఎస్సీలకు కేటాయించాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి కి ఎస్సీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో 8 మండలాలు, ఉన్నాయి దాదాపు రెండు లక్షల యాబై వేల పై చిలుకు ఓటర్లు ఉన్నారు.అందులో భాగంగా ఎస్సీ ఓటర్లు దాదాపు 50 వేలకు పైగా ఉన్నారు.నియోజకవర్గం ఏర్పాటు అయినా, ఎస్సీ సామాజిక వర్గానికి సరైన రాజకీయ అవకాశాలు రావడం లేదని అదేవిధంగా దాదాపు రెండు దశాబ్దాలు అవుతున్న కనీసం ఒక్కటైనా ఎంపీపీ.జడ్పీటీసీ స్థానాలు కేటాయించకపోవడం ఎస్సీలు మనోవేదనకు గురవుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సామాజిక న్యాయం పాటిస్తూ నియోజకవర్గంలో ఉన్న 8 మండలాలల్లో కనీసం రెండు ఎంపీపీ.జడ్పీటీసీ స్థానాలు ఎస్సీలకు కేటాయించి ఆ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని కోరారు.దేవరకొండ,పి.ఏ.పల్లి, చందంపేట మండలాలలో ఇంతవరకు ఎస్సీ రిజర్వేషన్ రాలేదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సరైన రాజకీయ అవకాశాలు రావడం లేదని అన్నారు. నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గం ఎస్సీ కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సామాజిక న్యాయం పాటిస్తూ రాజకీయ అవకాశాలల్లో ఎస్సీ సామాజిక వర్గానికి ఎంపీపీ. జడ్పీటీసీ స్థానాలు కేటాయించి ఆ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పొట్ట మురళి, అంకూరి నర్సింహా,ఎర్ర కృష్ణ జాంభవ్,అందుగుల సైదులు,తేరా గోవర్ధన్,ఎర్ర బిక్షపతి,నల్ల చెన్నయ్య, చెట్టుపల్లి రాములు, నాగిళ్ళ ఆంజనేయులు,అంకూరి శివ,నవీన్,శంకర్,అంజి, పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలి.

## రైతు సంఘం జిల్లా మాజీ సహాయ కార్యదర్శి సుంకర క్రాంతి కుమార్ డిమాండ్.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**



సాగర్ ఆయకట్టు రైతులు ఎగువ నుంచి వస్తున్న నీటితో సాగర్ ఇప్పటికే నిండుకుండను తలపిస్తుండడంతో ఆనందోత్సాహాల లో ఉండగా, ఇప్పటివరకు నీరు విడుదల కాకపోవడంతో ఇప్పటికే బోర్లు, బావులు ఆధారంగా నార్లు పోసుకున్న రైతులు కోళ్ల నీరు సరిపోక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో కొందరు నాటుకు సమాయత్తమవుతుండగా,బోర్ల, బావుల నీరు సరిపోకుంటే, నాటు వేస్తే పొలం ఎండిపోతుందని ఆందోళన లో ఉన్నందున, వెంటనే సాగర్ ఆయకట్టు రైతుల కోసం ఎడమ కాల ద్వారా పూర్తిస్థాయిలో నీటిని అందించి రైతులని ఆదుకోవాలని,తెలంగాణ రైతు సంఘం మాజీ జిల్లా కార్యదర్శి సామాజిక కార్యకర్త సుంకర క్రాంతి కుమార్ బుధవారం విలేకరుల సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ గాంధీని కలిసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కార్యవర్గ సభ్యులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘం కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ ని మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి శాలవల తో సత్కరించి ప్రత్యేకంగా అభినందించిన ఆరెకపూడి గాంధీ .ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ గుప్తా, అక్బర్ ఖాన్,నరేందర్ బల్లా, యూసఫ్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం అంజయ్య నగర్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కైలాస సుధాకర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఎల్లూరి బాల కిష్టయ్య గుప్తా, దాచ కృష్ణ గుప్తా,జనరల్ సెక్రటరీ కైలాస శ్రీనివాస్ గుప్తా,గౌరవ అధ్యక్షులు ఉడుత ప్రవీణ్ గుప్తా, కోశాధికారి కందూరి రవికుమార్ గుప్తా , మరియు గౌరవ సలహాదారులు ఉరుకొండ సంతోష్ గుప్తా, ఉడుత దత్తు, ఉడుత శ్రీనివాస్, కందూర్ రాజేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో వన మహోత్సవం...!

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలో గల (13) షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాలలో ... (5) రెసిడేన్షియల్ స్కూలలో... వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు .వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లలో గత వారం రోజులుగా మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుదవారం తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల జనగామ నందు జరిగిన వన మహోత్సవం కార్యక్రమానికిపింకేష్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వన మహోత్సవం ప్రాధాన్యత, పర్యావరణం, జీవ వైవిధ్యంలో శాస్త్రవేత్తల పాత్ర తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డా.విక్రం కుమార్ , తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం19వ డివిజన్ అల్లిపురం క్రాస్ రోడ్ నందు అధిక వాహనాలు తిరగడం వలన డ్రైనేజీ పూడిపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ స్తంభించిపోవటంతో స్పందించిన 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ తక్షణమే మున్సిపల్ సిబ్బందితో సమస్య పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు పాష భాస్కర్ నర్సిరెడ్డి బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి ఉదరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలు కురవాలని దేవాలయాల్లో జలాభిషేకం చేసిన... కొన్నె, బచ్చన్నపేట గ్రామాల ప్రజలు...

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం మండల కేంద్రంలోని శివాలయంలో, కొన్నె గ్రామంలో ఈశ్వరుడికి జలాభిషేకం చేశారు. రెండు గ్రామాల ప్రజలు పాడిపంటలు ఎండిపోతున్నాయని... వర్షాలు కురవాలని.. గ్రామంలో ఉన్న శివాలయంలో బిందెలతో శివునికి జలాభిషేకం చేస్తున్నారు. వానలు సమృద్ధిగా కురవాలని ఆ దేవున్ని మహిళలు, రైతులు, గ్రామాల ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వర్ణ దేవుడు కరుణించకుంటే...? రైతులకు గోదావరి జలాలతో చెరువులు నింపి... సాగునీరు అందించాలని..అధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కార్యక్రమంలో కోడూరు శివకుమార్ గౌడ్, ఉమ్మెత్త అనంతరెడ్డి, నల్లగోని బాలకిషన్ గౌడ్, కొత్తపెల్లి రాజయ్య, నర్రా మహేందర్ రెడ్డి, చీమల సుధాకర్ రెడ్డి, నర్రా లక్ష్మారెడ్డి, గోలి బుచ్చిరాజు, కూరెళ్ళ వెంకటరెడ్డి, కరుణాకర్, కుమ్మరి సత్తి, కుమ్మరి శ్రీనివాస్, మహిళలు నల్లగొని పుష్ప, గోలి మహేశ్వరి మంజమ్మ, కుమ్మరి పద్మ, చిమ్ముల సరిత, మంచాల కవిత, పాతూరి మంజుల, అట్లా విజయ, కోన అమరేశ్వరి, వంచ కిష్టారెడ్డి, చెరుకు కృష్ణారెడ్డి, చల్ల మైపాల్ రెడ్డి, కొండి ఉప్పల్ రెడ్డి, వంచ నరసింహారెడ్డి, ఎలికట్టే శ్రీనివాస్, గుత్తి సిద్ధిరాములు, మల్గ శ్రీకాంత్, చీర నరేష్, గందె నవీన్, బాణాల శ్రీనివాస్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కర్రే చంద్రయ్య తదితరులు పాలుగోన్నారు.





# ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఉప్పల్ నుండి నారపల్లి వరకు జరుగుతున్న ఫ్లైఓవర్ పనులను బుధవారం రోజు పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వీఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి , టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ సాధించిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత.....

## విద్యార్థులు పై చదువులపై ఆసక్తి చూపాలి

## కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు...

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆర్థిక సహకారం అందించి అండగా ఉంటుందని సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో 10 ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీ కాలేజీలో సీటు సాధించిన విద్యార్థులు పొట్ల వర్షిత, షేక్ ఆషీఫా లను అభినందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. కేవలం విద్య ద్వారానే పేదరికం జయించి సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకుంటామన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న కళలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బానోతు సుశీల బాయి, పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్,, లైటింగ్ ప్రసాద్, ముత్తవరపు రామారావు, ఉపాధ్యాయులు పుణ్యవతి, మంగమ్మ, స్వరూప, వరలక్ష్మి, శ్రీదేవి, యామిని,నీరజ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభంజన్ యాదవ్ మరణం... బీసీ ఉద్యమాలకు తీరని లోటు: కన్నా

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ప్రభంజన్ యాదవ్ తెలంగాణ కోసం బీసీల రాజ్యాధికారం కోసం పరితపించిన నాయకుడు... చైతన్యానికి ప్రతీకైన జనగామ గడ్డన పట్టిన బిడ్డ... తెలంగాణ సాధన ఆకాంక్ష నెరవేరింది..బీసీల రాజ్యాధికార లక్ష్యం నెరవేరకుండానే మరణించటం...బీసీ ఉద్యమాలకు తీరని లోటనీ..బి సి సంఘాల సమన్వయ కర్త కన్న పరశురాములు అన్నారు. ప్రభంజన్ యాదవ్ మరణవార్త విన్న ఆయన మాట్లాడుతూ... రాయటం, మాట్లాడటం, ఉపన్యాసించటం, ప్రభంజన్ కు ఉన్న మంచి అలవాట్లు...తాను బీసీ మీటింగ్స్ పెడుతూనే ఎవరు బీసీ మీటింగ్స్ పెట్టిన పిలిసిన పిలవకున్న భాద్యతగా అటెండ్ అయ్యి ఆయా మీటింగుల్లో ప్రధాన భూమిక పోషించే కమిట్మెంట్ ప్రభంజన్ది తన సూచన సలహాతో ఘస్టు సుదీర్గంగా ఉపన్యాసించేవాడు... ప్రభంజన్ చాలా రచనలు చేసాడు..గ్రంథాస్త్రం చేసాడు. వివరించారు.తన పరిజ్ఞానంతో తన వాదనను బలంగా వినిపించేందుకు ప్రయత్నిచ్చేవాడు.. దానివల్ల కొన్ని అవకాశలు కూడా కోల్పోయ్యాడు కూడా అదరిని బెదరని తత్త్వం ప్రభంజన్ది గత ఐదు నెలలుగా క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. కాన్సర్ని ముందస్తుగానే గుర్తించారు పరవాలేదు కోలుకుంటాడు అనుకు న్నారు. హటాత్తుగా ఈ వార్త వినవలసివచ్చింది చివరి అంకం లో కూడా తన సహజత్వం తో మొండిగా వ్యవరించి బంధువులు మిత్రులను శోకంలో ముంచి భువి నుంచి దివికేగిన ప్రభంజన్ ఆత్మకు శాంతి సద్గతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు కన్న పరశురాములు ఓ ప్రకటనలో తెలిపారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన... కోడూరు శివకుమార్ గౌడ్....

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన బండెల రమేష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా... విషయం తెలుసుకొని.. ఆర్ వి ఎం ఆస్పత్రికి వెళ్లి..కుటుంబ సభ్యులను పరామర్శించి..వారికి నేనున్నానని..మనో ధైర్యం చెప్పి..వైద్య ఖర్చులకుగాను ₹5000/-ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్... ట్రైలర్ వృత్తి చేసుకుంటూ రేక్కాడితే గాని డొక్కాడని రమేష్ కు..ఆర్థిక సాయం అందజేసినందుకు... అతని కుటుంబ సభ్యులు శివకుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. పరామర్శించిన వారిలో వంచ వెంకట్ రెడ్డి, ఎలికట్టే శ్రీనివాసు గౌడ్, కందుకూరి కనకరాజు, గూడెంల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో కళాకారుల పాత్ర వెలకట్టలేనిది

## -హైదరాబాద్ అడిషనల్ డిసిపి (సిటీ ట్రాఫిక్ ) తేజావత్ రాందాస్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సమాజంలో కళాకారుల పాత్ర వెలకట్టలేనిదని హైదరాబాద్ అడిషనల్ డిసిపి ( సిటీ ట్రాఫిక్ ) తేజావత్ రాందాస్ నాయక్ అన్నారు. నేలకొండపల్లిలో సకల కళాకారుల జేఏసీ ఆత్మీయ సమ్మేళనం కు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను ఒక కళాకారుడునని అక్కడ నుంచి నుంచే పోలీస్ శాఖలోకి వచ్చానని తెలిపారు.కళాకారులందరికీ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని కళాకారులతో కలిసి నేను పుట్టినా నేలకొండపల్లి మండలంలో నా కళాకారుల సమావేశంలో పాల్గొనడం నా పూర్వ జన్మ సుకృమైనదని అన్నారు.సకల కళల పరిరక్షణ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం తెల్లగొర్ల లింగస్వామి అధ్యక్షతన నిర్వహించాలి సందర్భంగా




లింగస్వామి మాట్లాడుతూ కళాకారులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కళాకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ పాండే మాట్లాడుతూ కళాకారులందరికి గుర్తింపు కార్డుసు కళాకారుల పింఛన్లు .హెల్త్ కార్డులు అర్హత గల ప్రతి కళాకారులకి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తునికిపాటి లక్ష్మణాచారి తేజవత్ తేజ వేపూరి సత్యనారాయణ మొగిలి నాగేశ్వరరావు చిలకబత్తిని వీరబాబు అంజయ్య మమత జగన్ నాగయ్య విజయ్ రామ కట్టెకోల వెంకటేశ్వర్లు జానపద కళాకారులు పకృతిని పెద్దపాక విజయ్ కొమ్ము రమ్య తదితరు కళాకారులు పాల్గొన్నారు.

# సాగుకు నీటి విడుదల చేయాలి

## ఎన్ఎస్పి డివిజన్ ముందు రైతుల ధర్నా

**మిర్యాలగూడ, జూలై 16 అక్షిత ప్రతినిధి :**

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎన్ఎస్పీ డివిజన్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. సాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 560 అడుగుల మేర నీరు చేరిందన్నారు. శ్రీశైలం డ్యాం నుండి సాగర్ ప్రాజెక్ట్ కు రోజు 50 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుందని, ప్రాజెక్ట్ పూర్తిగా నిండే అవకాశం ఉన్నందున సాగర్ ఎడమ కాలవకు సాగునీరు విడుదల చేసి వానకాలం సాగు పనులలో ఉన్న రైతులందరికీ మేలు చేసి ఆదుకోవాలని వారు కోరారు. ప్రాజెక్టులో ఉన్న నీటిని సాగు, తాగు నీరు పేరిట ఆంధ్రా, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులో ముందుగా ఎడమ కాల్వ ఆయకట్టుకు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. నీటి విడుదల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంటల దిగుబడి అధికంగా రావడానికి, ప్రభుత్వ యంత్రాంగం, ఎన్ఎస్పి అధికారులు సహకరించాలని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పాల్వాయి రామ్ రెడ్డి, మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, గాయం వీరారెడ్డి , లిఫ్ట్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పాదూరి శశిధర్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, మండల పార్టీ కార్యదర్శి ఎం.రవినాయక్, కోటిరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ వస్కుల సూర్యం పాల్గొన్నారు.

# రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

## జేఏసీ చైర్మన్ నరసయ్య పంతులు

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**



అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా కేంద్రం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేర్యాల ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటుచేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని జేఏసీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని దూల్మిట్ట, మద్దూర్, కొమురవెల్లి, చేర్యాల అఖిల పక్ష జేఏసీ నాయకులు స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టి గాంధీ కూడలి వరకు జేఏసీ జెండాలు పట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నర్సయ్య పంతులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా అధికారికంగా ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. చేర్యాల ప్రాంతం విద్య, వైద్య, వ్యాపార రంగాల్లో వెనుకబడి ఉందని, చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేర్యాల రెవెన్యూ డివిజన్‌ను 100 రోజుల్లో చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి జనగామ బహిరంగ సభలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని విమర్శించారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనేత ముస్త్యాల బాల్ నర్సయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, టీటీడీపీ పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్, చేర్యాల మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, కొమురవెల్లి మాజీ ఎంపీపీ తలారి కీర్తన -కిషన్, మాజీ జెడ్పిటిసి సిద్ధప్ప, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, మంగోలు చంటి, వడ్లకొండ సంజీవులు, రాళ్లబండి నాగరాజు, తిరుపతి రెడ్డి, వెంకట్ మావో, మద్దూరు మండల మాజీ జెడ్పిటిసి నాచాగోని పద్మ- వెంకట్ గౌడ్ తో పాటు నాలుగు మండలాల అఖిలపక్షం పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, వర్తక వాణిజ్య సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కుమారుడి జన్మదిన వేడుకలు

**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కుమారుడు సుశి ఇన్ఫ్రా %ఠ% మైనింగ్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి,బాణసంచా పేల్చి జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



